VISALAANDHRA VIJAYAWADA PHONE No. 376

4 పేజీలు 7 నయాపైసలు రిజిష్టరు నెం. 20 A

'విశాలాంధ్ర' పత్రిక

చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం ...	28.00 ...	30.00
ఆరు మాసాలు ...	14.00 ...	15.00
మూడు మాసాలు ...	7.00 ...	7.75
ఒక మాసం ...	2.40 ...	2.60

విశాలాంధ్ర

సంపుటి 12 | విజయవాడ • 21 నవంబరు 1962 • బుధవారం | సంచిక 224

గుణము లక్షణాయుక్తము సుపయోగించు పొడుపు
సాధారణము హానిలేని తీపు ఉప్పు
సంజీవ్ గూడు పండుపొడి
శిష్టమైన అయుర్వేద మిశ్రమములు
ఆల్ మంత్రిక్ — సరిమూల బలవృద్ధి టానిక్
మిలోలా — ఆరోగ్యమును వృద్ధిపరచును
బంగారమలక్ష్మీ లవణం
మా స్టాకిస్టులుగా ఉండుటకు మీ కిష్టమేనా?

బొండిలాకు దక్షిణంగా కొన్ని మైళ్లవరకు చైనా సేనల ఆక్రమణ

నేఫా, లడక్‌లలో యుద్ధ పరిస్థితిని వివరిస్తూ రాజ్యసభలో ప్రధాని నెహ్రూ ప్రకటన

చుసుల్ మనచేతుల్లోనే ఉన్నదని వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 20

బొండిలాకు కొన్ని మైళ్ళు యివతలవరకు చైనా సేనలు పురోగమించాయని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో తెలియజేశారు. చైనాసైన్యాలను మన సైన్యాలు నిలవరించి పోరాడుతున్నాయని శ్రీ నెహ్రూ ప్రకటించారు. బొండిలా చైనా వశమైంది.

లడక్‌లోవున్న చుసుల్ మన స్వాధీనంలోవున్నదని శ్రీ నెహ్రూ చెప్పారు. కాని లడక్‌లో దూరంగావున్న ఒకగస్తీ కేంద్రంపై చైనీయులు దాడిచేశారనీ, ఇప్పుడది శత్రువు చేతుల్లో వున్నదని ఆయనన్నారు.

నేఫా ప్రాంతంలో చైనావారి పురోగమనం ఇప్పుడుఆపివేయబడిందని ఆయన చెప్పారు.

దాడిచేస్తున్న చైనా సైనికదళాల ఉద్దేశ్యాలేమిటో తాను చెప్పజాలననీ, అయితే ఎంతటి చేదుకైనా మనం సంసిద్ధపడి వుండాలనీ శ్రీ నెహ్రూ అన్నారు.

పెకింగ్‌లోని మన దౌత్య ప్రతినిధి విన్నిటోజున అక్కడ విదేశాంగ కార్యాలయానికి వెళ్ళారా? ఇప్పుడు అలా వెళ్ళడం మన మనో నిబ్బరాన్ని బలహీన పరచదా అని ప్రశ్నించగా శ్రీ నెహ్రూ యిలా అన్నారు:

"మనవద్దనుండి వెళిన సందేశాన్ని విదేశాంగ కార్యాలయంలో అందజేయడానికి ఆయన వెళ్ళి వుండవచ్చు."

ప్రశ్నోత్తరాల సమయం అనంతరం వివిధ యుద్ధరంగాల్లోని తాజా పరిస్థితిపై క్లుప్తంగా ఒక ప్రకటనచేస్తూ శ్రీ నెహ్రూ యిలా అన్నారు:

లడక్ ప్రాంతంలో చుసుల్‌పై పదే పదే తీవ్రంగా దాడి జరిపారని నిన్న చెప్పాను. కాని ఆ దాడులను తిప్పికొట్టడం జరిగింది. లడక్‌లో దూరంగా వున్న రెసంగ్లా అనే గస్తీ కేంద్రంపై కూడా దాడి జరిగింది. అది రెండు పార్శ్వాల చేతులు మారింది. ఇప్పుడా కేంద్రం శత్రువు చేతుల్లోనే వుంది. కాని చుసుల్ మాత్రం మన చేతుల్లోనే వుంది.

అవతలివైపున అంటే నేఫాలో చైనా సైనికులు ముందుకు వచ్చారు. నిన్న వారు బొండిలా సమీపంలో వున్నారు. వారు బొండిలాను స్వాధీనం చేసుకొని ఇప్పుడు బొండిలాకు కొన్ని మైళ్లు యివతలికి వచ్చారు. జరిగిన ప్రధాన సంఘటన యిదే.

మనం తీసుకోవలిగిన చర్యల నన్నింటినీ మన సైన్యాధికారులు తీసుకున్నారనే విషయాన్ని నేను చెప్పగా చెప్పవలసిన లేదు.

చైనా సైనిక దళాల ఉద్దేశ్యం ఇంకా

(మిగతా 2 వ పేజీలో)

నిర్ణయాత్మకదశలో ఉన్న నేఫా పోరు

పి. టి. ఐ. విలేకరి కథనం

తేజ్‌పూర్, నవంబరు 19

సేలా పతనం కావడంతోను, సుబన్సిరీలో చైనావారు కొత్తరంగాన్ని తెరవడంతోను నేఫాకోసం భారతదేశం సాగిస్తున్న పోరాటం నిర్ణయాత్మకదశలో నేడు పడిందని పి. టి. ఐ. ప్రత్యేక విలేకరి వ్రాస్తున్నాడు.

బొండిలావద్ద శనివారం నాడు ఆకస్మాత్తుగా అగుపించిన చైనావారు భారత రక్షణక్రేణులను అధిగమించారు. 16 వేల అడుగుల ఎత్తున ఉన్న సేలా కనుమవద్దగల భారత రక్షణ కేంద్రాలను విచ్ఛిన్నం చేశారు. అయినా సేలావద్ద భారత సైనికులు గట్టిగా ప్రతిఘటించి చైనావారికి తీవ్రనష్టాలు కలుగజేశారు.

కామెంగ్ డివిజన్‌లో దిగువనవున్న డీఫ్‌కు చైనాదురాక్రమణదార్లు ఏమార్గం ద్వారా చేరుకొన్నారో తెలియడం లేదు. ఇక్కడ వారు భారత రక్షణ క్రేణిని విచ్ఛేదంచేశారు.

రక్షణ మంత్రిగా శ్రీ వై. బి. చావన్

బుధవారం నాడు పదవీ స్వీకారం

న్యూఢిల్లీ, నవంబరు 19

శ్రీ వై. బి. చావన్ రక్షణమంత్రిగా బుధవారం ఉదయం పదవీ స్వీకారం చేయగలరని తెలుస్తోంది.

ఈ వేళ సాయంత్రానికి ఆయన ఇక్కడికి వస్తారని తెలుస్తోంది.

జనరల్ కరియప్ప

కేంద్ర పౌరకమిటీలో చేర నిరాకరణ

న్యూఢిల్లీ, నవంబరు 19

భారత సైన్య మాజీ సర్వసేనాధిపతియైన జనరల్ కె. యమ్. కరియప్ప నేడొక ప్రకటన చేస్తూ కేంద్ర పౌరకమిటీలో చేరవలసిందిగా చేయబడిన ఆహ్వానాన్ని తాను అంగీకరించలేదన్నారు.

ఇందుకు కారణమేమిటని ఆయనను ప్రశ్నించగా కమిటీలో చేరకుండా వెలుపల వుంటేనే తాను దేశానికి బాగా సేవ చేయగలని భావిస్తున్నానని చెప్పారు.

ఈ కమిటీ యిటీవల శ్రీమతి ఇందిరా గాంధీ అధ్యక్షతను ఏర్పడింది.



హిందూ దత్తత బిల్లు

న్యూఢిల్లీ, నవంబరు 19

లోక్‌సభ ఆమోదించిన హిందూ దత్తత, మనోవర్తి (సవరణ) బిల్లును రాజ్యసభ క్లుప్తంగా చర్చించి ఆమోదించింది.

అంతిమ విజయం లభించేవరకూ పోరాడతామని పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబరు 20

చైనా పెడుతున్న షరతులపై వారితో భారతదేశం ఎన్నటికీ రాజీపడదనీ, విజయం సాధించేవరకు పోరాడుతుందని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో హర్షధ్వానాలమధ్య ప్రకటించారు.

"చైనావారు ఆక్రమించిన భారత భూభాగమునుండి వారిని గెంటివేసేవరకు మనం పోరాడుతూనే వుంటాం" అన్నారు శ్రీ నెహ్రూ.

చైనావైన్యాలు, బొండిలా పర్వత శ్రేణిని ఆనుకొని వున్న రోడ్డుపై ముందుకు తోసుకొని వస్తున్నవనీ, మన సైన్యాలు వారిని ఎదుర్కోవడానికి వీలుగా వారిపురోభాగంలో మోహరింపబడ్డాయనీ శ్రీ నెహ్రూ ప్రకటించారు.

ఈరోజు సాయంత్రం కొంతమంది పార్లమెంటు సభ్యులను తాను కలుసుకొని మాట్లాడుతానని శ్రీ నెహ్రూ అన్నారు.

ఎంతకాలం పట్టినాసరే భారతదేశం పోరాటం సాగిస్తూనే వుంటుందని మన మాతృభూమిలో శత్రువు తిష్టవేసుకొని వుండటానికి మనం అంగీకరించబోమని శ్రీ నెహ్రూ అన్నారు.

హర్షధ్వానాలమధ్య ప్రధాని యిలా అన్నారు:

"పోరాటం ఎన్నాళ్లుపొగినా, సంవత్సరాల తరబడి సాగినా సరే, భారతదేశం శత్రువు దండయాత్ర జరిపి లొంగడం కాని, శత్రువుముందు మనం మోకరిల్లడం కాని ముమ్మాటికీజరగదు."

"చైనా దండయాత్రను ఎదుర్కొనడానికై సహాయం చేయవలసిందిగా మిత్ర దేశాలను కోరాము. ఈ క్లిష్టసమయంలో మన మిత్రులు ఏమి సహాయం చేసినా దాన్ని స్వీకరించడానికి మనం సిద్ధంగా వున్నాము."

ఇతోధిక ఆయుధ సహాయానికై కెన్నెడీకి నెహ్రూ విజ్ఞప్తి

వాషింగ్‌టన్, నవంబరు 19

భారత దేశానికి పెద్దఎత్తున ఆయుధాలు సరఫరా చేయాలని కోరుతూ కెన్నెడీకి శ్రీ నెహ్రూ వ్రాసిన లేఖను భారతదేశ రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ అమెరికాఅధ్యక్షునికి నేటిసాయంత్రం అందించారు.

తరువాత శ్రీ బి. కె. నెహ్రూ విలేకరులతో మాట్లాడుతూ, ఇటీవిన్నమైన ఆయుధ సహాయం చేయవలసిందిగా భారతదేశం బ్రిటన్, కెనడా దేశాలను కూడా కోరిందని వెల్లడించారు.

నేఫా ప్రాంతంలో బొండిలా మొదలగు ప్రాంతాలు చైనావశమయ్యాయనే వార్తలు ఇక్కడికి అందీఅందడంతోనే శ్రీ నెహ్రూ కెన్నెడీని కలుసుకొని ఈ లేఖను అందివ్వడం జరిగింది.

అరగంటసేపు జరిగిన ఈ సమావేశంలో అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్‌కూడ పాల్గొన్నారు.

భారత ప్రధాని కెన్నెడీకి వ్రాసిన లేఖలో యుద్ధ పరిస్థితినిగూర్చి ఆయనకు వివరిస్తూ వెనువెంటనే ఆయుధాలు సరఫరా చేయవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారని తెలుస్తున్నది.

చైనాకు వ్యతిరేకంగా భారతదేశంలో సైన్యాన్ని సమీకరించడం అంతే త్వరగా జరుగక పోయినా, తగినన్ని ఆయుధాలు అందగానే, భారతదేశం చైనాను గట్టిగా ప్రతిఘటించే దశకు రాగలదని ఇక్కడి అధికార వర్గాలు విశ్వసిస్తున్నాయి.

ప్రధాని నెహ్రూ వెనుక భారతదేశ ప్రజలకు ఒక్క మనిషిగా సమీకృతులైన తీరు అమోఘంగా వుందని ఇక్కడి రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

ఈ లోగా సాయిగాన్ ప్రభుత్వం చర్యలు, ఈ ఆయుధాల సరఫరాపట్ల మీకు ఆవలంబిస్తున్న వైఖరి యిప్పటివరకు కొంత అందోళన కలిగిస్తుందని పి.టి.ఐ. విలేకరి వ్రాస్తున్నారు.

రాజమండ్రి ఉబ్బస వైద్య ప్రముఖులు, శిల్పులు ఫార్మ శ్రీ నిర్మాతలు శ్రీ పన్నాల రాజాగారు తమ 67వ ఏట మరణించారు. కొలది రోజులక్రితం వాకు లాంచిరుండి దిగబోతుండగా గాయాలు తగిలాయి.

తమషరతులమీదతప్ప సంప్రతింపులకు ఒప్పు కోరటు: వివిధ దేశాలకు చైనా ప్రభుత్వ లేఖ

పెకింగ్, నవంబరు 19

భారత - చైనా సరిహద్దు తగాదా, ఉభయదేశాల మధ్య ముఖాముఖి సంప్రతింపులద్వారా మాత్రమే పరిష్కారం కాగలదనీ, తటస్థదేశాల మధ్యవర్తిత్వం ఈ సంప్రతింపులు జరిగేలా చేయడానికే పరిమితం కావాలనీ, వివిధ దేశాల ప్రభుత్వాలకు చైనా ప్రభుత్వం ఖండితంగా తెలిపిందని దౌత్యవర్గాలవలన తెలుస్తోంది.

సరిహద్దు తగాదాపై సంప్రతింపులకు ప్రాతిపదికగా గత మాసం తాము చేసిన మూడు ప్రతిపాదనలకు ప్రధానంగా అనుగుణం కాని మూడవదేశపు వేటిని తాను పరిగణనలోకితీసుకోనని హిందూదేశపు ప్రభుత్వం స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

ఆసియా, ఆఫ్రికా దేశాల రాజ్యాధిపతులకు ఇటీవల చౌ ఎన్ లై పంపిన లేఖల్లోని ముఖ్యాంశాలివే అని దౌత్యవర్గాల వలన తెలుస్తోంది.

సరిహద్దు తగాదా పరిష్కారానికై గిన్నీ, టాంగన్యీకా, విశ్వఅబ్బు రిపబ్లిక్ ప్రభుత్వాలు చేసిన సూచనలకు జవాబుగా చౌ ఎన్ లై పంపిన తాజాలేఖలోని కొన్ని భాగాలను ఇక్కడ పత్రికలు నేడు ప్రచురించాయి.

ఇరవైఅయిదు ఆసియా - ఆఫ్రికా దేశాల రాజ్యాధిపతులకు చైనా ప్రభుత్వం, కొన్ని మ్యాపులతోసహా ఇటీవల పంపిన ఇరవై రెండు పేజీల లేఖ కాకుండా సరి విషయాలను పొందుపరుస్తూ చౌ ఎన్ లై రాసిన మరొక లేఖ ఇది.

ప్రస్తుత పరిస్థితి ఆందోళనకరమనీ, రాజకీయ వాతావరణంలో ఈ క్షుణ్ణ మరింత విస్తరించకావచ్చునని, చౌ ఎన్ లై తన లేఖలో రాశారని తెలుస్తోంది.

మధ్యవర్తుల పాత్రను గురించి ఈ లేఖ ఇలా సూచిస్తున్నదని తెలుస్తోంది:

ఉభయపక్షాలతోనూ స్నేహంగలవారు నిర్వహించవలసిన నిర్మాణాత్మకమైన పాత్ర, తగినవారిలో ప్రత్యక్షంగా ఇరుపక్షాలు కూడా, ఉభయ పక్షాలమధ్య ప్రత్యక్ష సంప్రతింపులు జరిగేలా చేయడమే అని ఈ లేఖలో చౌ ఎన్ లై తెలిపారు.

తగాదా పరిష్కారానికై మక్రుమా చేసిన సూచనలు చౌ ఎన్ లై ఆయనకు రాసిన లేఖలో పునరుద్ధరించారని తెలుస్తోంది.

నాజర్ చేసిన ప్రతిపాదనలకు నిరాకరిస్తూ అక్టోబరు 28వ తేదీన చౌ ఎన్ లై పంపిన తంతిలోని భాగాలుకూడా పత్రికలు నేడుప్రచురించాయి. భారతి, చైనా దేశాలమధ్య తిరిగి సామరస్యాన్ని కుదర్చడానికి జరుగుతూన్న ప్రయత్నాలు ప్రశంసనీయమని అంటూనే, నాజర్ అసలుపరిస్థితిని సరిగా గ్రహించలేదని ఆ తంతిలో సూచించారు. ప్రస్తుత సంక్షుణ్ణతకు దారితీసిన పరిస్థితిని నాజర్ పూర్తిగా తెలుసుకొని ఉంటే, సరిహద్దుల్లో సెప్టెంబరు ఎనిమిదికి పూర్వపు స్థానాలను గాని, సాయుధ పోరాటం ప్రారంభమయిన అక్టోబరు ఇరవై నాటి స్థానాలను గాని, తిరిగి ఏర్పరచడం, తగాదా శాంతియుత పరిష్కారానికి హేతుబద్ధమైన ప్రాతిపదికకాలదని ఆయన గ్రహించి ఉండేవారని చౌ ఎన్ లై రాశారు.

గత వందసంవత్సరాలలో వివిధ దేశాలు ప్రచురించిన దేశపటాల్లో భారతి - చైనా సరిహద్దును చూపే భాగాలను ఎత్తి ముద్రించి, చైనా ప్రభుత్వ లేఖతోపాటు పంపారు.

వివాదగ్రస్తమయిన ప్రదేశంలో చైనాకు చెందిన భాగాలను భారతదేశం మెల్లమెల్లగాఆక్రమించుకో ప్రయత్నించిందన్న చైనా వాదనను రుజువు చేసుకోడానికి ఈ మ్యాపులను పంపాం.

భారత దేశానికి అమెరికా ఆయుధాల సరఫరా వార్తలు పెకింగ్ పత్రికలు ప్రముఖంగా ప్రచురించాయి.

ఇతర ఆసియా ఆఫ్రికా దేశాల దృష్టిలో భారతదేశ తటస్థ విధానాన్ని దులకనజేసే ప్రచారాన్ని చైనా పత్రికలు ఇప్పుడు మరింత తీవ్రంచేశాయి.

భారత దౌత్యప్రతినిధితో చౌ, చెన్ యీల సంభాషణ

పెకింగ్, నవంబరు 19

పెకింగ్‌లోని భారత దౌత్య ప్రతినిధి పి. కె. జెకోని పిలిపించి, చైనా ప్రధాని చౌ ఎన్ లై విదేశాంగమంత్రి చెన్-యీలు ఈవేళ మాట్లాడారని 'చైనా వార్తాసంస్థ తెలిపింది. సరిహద్దు పోరాటంలోని ప్రస్తుత పరిస్థితిని గురించి వారాయనతో చర్చించారని కూడా ఈ వార్తాసంస్థ తెలిపింది.

నవంబరు 16న సాయంత్రం తిరువనంతపురం వైద్య కళాశాల విద్యార్థి యూనియన్‌కు మద్రాసు ఎగ్మోర్ వైద్యశాల స్త్రీ రోగుల డా. పట్టాభి రామన్ ప్రారంభోత్సవం చేశారు.

పొగమేఘాలు — మీరాకకు నిదర్శనమా!
ఉత్తరప్రదేశ్‌గవర్నర్యాలయమునకు వ్యాపార రీత్యా వెళ్లినప్పుడు, మీ ఆగమన సూచకంగా వచ్చినవి సిగరెట్ పొగమేఘాలుగాని, మీ రాకకు విదర్శనంగా నేలమీద సిగరెట్ పీకలు, అగ్గిపుల్లల రేణిగాని రూపిగా వుండ అవసరం లేదు.
మామపానమునకు, బహుకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి
పనామా

ఇవి చివరి దమ్ము వరకూ మంచివి
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

భారత సర్వ సైన్యాధ్యక్షుడుగా జనరల్ చౌదరి నియామకం

ప్రస్తుతం ఈపదవిలోవున్న థాపర్‌కు దీర్ఘకాలం సెలవు మంజూరు

న్యూఢిల్లీ, నవంబరు 20

దక్షిణ సైనిక మండలానికి చెందిన లెఫ్టినెంట్ జనరల్ జె. యమ్. చౌదరి సర్వ సైన్యాధ్యక్షుడుగా నియమించబడ్డారు. ఈ విషయాన్ని నేడు ప్రధాని నెహ్రూ రాజ్యసభలో ప్రకటించారు.

ప్రస్తుతం సర్వసైన్యాధ్యక్షుడుగా వున్న జనరల్ థాపర్ ఆనారోగ్య కారణంగా దీర్ఘకాలం సెలవు పెట్టారు.

ఈ మార్పును నేడు ప్రధాని నెహ్రూ రాజ్యసభలో ప్రకటించగానే సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

ప్రధాన మంత్రి యిలా చెప్పారు: మన సర్వసైన్యాధ్యక్షుడైన జనరల్ పి. యన్. థాపర్ ఈవేళ ఉదయం అనారోగ్యకారణంగా దీర్ఘకాలం సెలవు పెట్టారు. ఆయనకు సెలవు మంజూరు చేయబడింది. ఆయన స్థానంలో ఆయనసీనియర్ ఆఫీసర్ అయిన లెఫ్టినెంట్ జనరల్ జె. యమ్. చౌదరి సర్వసైన్యాధ్యక్షుడుగా నియమించబడ్డారు.

విజయవాడ వైస్ ఛైర్మన్ ఎన్నిక

ఈ నెల 28 వ తేదీన

విజయవాడ, నవంబరు 20.

విజయవాడ మునిసిపాలిటీ ఉపాధ్యక్షుని ఎన్నిక యీ నెల 28 వ తేదీ ఉదయం 10.30 గంటలకు మునిసిపల్ కార్యాలయంలో జరుగుతుంది. అదేరోజు సాయంత్రం 2 గంటలకు అపాయింటుమెంట్సు కమిటీ ఎన్నిక, 4 గంటలకు కంట్రాక్టుకమిటీ ఎన్నిక కూడా జరుగుతుంది. (వి. వి.)

దేశంలో లేబరు ప్యాంటు గోడ వానిని దేశరక్షణకొరకు ఏర్పర్చాలని ఆలోచిస్తున్నాము.

కమ్యూనిస్టు దేశాల ఆర్థిక సంస్థ శిఖరాగ్ర చర్చలు

త్వరలో జరుగునని క్రుశ్చేవ్

మాస్కో, నవంబరు 19

కమ్యూనిస్టు దేశాల ఆర్థిక సంస్థ (కమ్యూనిస్టు దేశాలమధ్య ఆర్థిక సహకారం గురించి సమాలోచనలు జరిగే సంస్థ) శిఖరాగ్ర సమావేశం త్వరలో జరగవచ్చునని, ఆర్థిక సహకారం గురించి వారికొంత ముందుగుండే సమావేశంలో జరుగవచ్చునని సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ నేడు తెలిపారు.

సోవియట్‌లో పారిశ్రామిక, భవన నిర్మాణ, వ్యవసాయరంగాలలో పార్టీ కార్యవర్గ పునర్వ్యవస్థీకరణం గురించిన ఒక ప్రసంగంలో ఈ విషయాన్ని తెలిపారు.



విశాలాంధ్ర

సర్వ సమీకరణ

"వ్యసనం అడుతున్నది ఒక ఆటకాదు ఇదిదాపు బతుకుల ఆట. లక్షలాది ప్రజల జీవన్మరణ సమస్య."

ప్రధాని రేడియో ప్రసంగంలో జాతినుద్దేశిస్తూ చెప్పినమాటలివి.

నిజంగానే, భారతజాతి నేడు జీవన్మరణ సమస్య నెదుర్కొంటున్నది.

లావాంగ్ పతనమైందన్న వార్త వెలువడిన కొద్దిసేపటికే, జూంగ్, ఆ పిమ్మట చుసూల్‌లో ఒక కేంద్రం అపిమ్మట పొండిలా పతనంవార్తలు విన్నాము.

అస్సాంకు 80 మైళ్ళ దూరం వరకు చీనా దురాక్రమణ సేనలు చొచ్చుకు వచ్చాయి.

మరికొన్నిప్రదేశాలకు కూడా మనం సిద్ధంగా ఉండాలని ప్రధాని నెహ్రూ హెచ్చరిస్తున్నారు.

ఏది ఏమైనా అంతిమ విజయం మనదేనని, అంతవరకూ విశ్రమించేదిలేదని కూడా ప్రధాని శపథం వహించారు.

మంచిదే. కాగా ప్రభుత్వం నేటి అత్యవసర పరిస్థితుల కనుగుణంగా దేశంలోని ఆర్థిక రాజకీయ శక్తుల సమీకరణకు కృషిచేస్తున్నదా అనేదే మా ప్రశ్న.

లేదు అని అందుకు మా సమాధానం కూడా.

జాతీయ రక్షణనిధికి విరివిగా విరాళాలు వస్తున్నాయి. కార్మికులు, రైతులు, పేదప్రజలు, చివరకు జైళ్ళలోని ఖైదీలు సైతం అత్యుత్సాహంతో తృణమో, పణమో, తమ కష్టార్జితంనుండి చందా లిస్తున్నారు.

కాగా రాజభరణాల పేరుతో ఏటా లక్షల ధనాన్ని స్వీకరిస్తున్న రాజప్రముఖులు, ఏ ఒకరిద్దరో తప్ప తమ భరణాలను తాత్కాలికంగా కొంచమైనా తగ్గించుకుంటామని మాటమాత్రం కూడా అనలేదు.

ప్రభుత్వం వారిచేత ఆ మాట అనిపించలేకపోయింది.

మామూలు పరిస్థితులలోనే, ఈ రాజభరణాలు కట్టబెట్టటం, దేశ ఆర్థికపురోగతికి గుదిబండగా ఉంది. నేటి పరిస్థితులలో ఈ దుబారా క్షమార్హం కాదు.

మన సైనికులు తమ ప్రాణాలను కార్మిక కర్షకులు తమ శ్రమను స్వేదజలాన్ని, దేశరక్షణకై ఒడ్డుతున్న సమయమిది.

రాజ ప్రముఖుల భోగలాలసతకు లక్షలు కట్టబెట్టడం నేడు ప్రభుత్వం చేయదగిన పనికాదు

వెంటనే రాజభరణాలన్నిటినీ నిలిపివేసి, ఆ ధనాన్ని దేశరక్షణకు వినియోగించాలి. ఇది ప్రభుత్వం చేయవలసిన మొదటి కర్తవ్యం.

ప్రైవేటు బ్యాంకులను జాతీయం చేస్తే ప్రభుత్వానికెంతో ఆదాయం వస్తుందని, అలా చేయవలసిందనీ, చాలాకాలంగా ప్రజలు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం వినిపించుకోవటం లేదు ఈ నిర్లక్ష్యం నేడు క్షమార్హంకాదు ప్రభుత్వం ప్రైవేటు బ్యాంకులన్నిటినీవెంటనే జాతీయం చేయటం రెండో కర్తవ్యం.

మద్యపాన నిషేధం వలన అదురలవాటు తగ్గకపోగా ఏటా దేశం మొత్తంమీద రు. 300 కోట్ల ఆదాయాన్ని ప్రభుత్వం నష్టపోతున్నది. ఈ నిరర్థకమైన విషేధాన్ని వెంటనే రద్దుచేయడం మూడో కర్తవ్యం.

భారతకార్మికవర్గం దేశరక్షణకు, అధికోత్పత్తికి తన సంసిద్ధతను వెలిబుచ్చింది ప్రస్తుత క్లిష్టపరిస్థితులలో, కార్మికులు, యజమానులు స్వచ్ఛందంగా తమ ప్రయోజనాలను అదుపులో పెట్టుకొని అధికోత్పత్తికి కృషిచేయాలని త్రైపాక్షిక సభ ఆమోదించిన తీర్మానాన్ని అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు జనరల్ కౌన్సిల్ ఆమోదించింది. వివిధ రాష్ట్ర శాఖలు ఇదే వైఖరిని ధృవపరుస్తూ ప్రకటనలు చేశాయి.

కాగా కార్మికవర్గం ప్రదర్శిస్తున్న ఈ సహకార భావాన్ని ప్రభుత్వమూ, యజమానులూ గుర్తించాలి తమవంతు బాధ్యతలను నెరవేర్చటానికి సంసిద్ధత వెలిబుచ్చాలి.

ధరల పెరుగుదలవలన కలుగుతున్న అనర్థాలనుండి కాపాడటానికి, సమ్మె చేయవలసిన అవసరమే కార్మికవర్గానికి కలిగించకుండా ఉండటానికి ప్రభుత్వమూ, యజమానులూ కృషిచేయాలి.

ఇది ప్రభుత్వం చేయవలసిన నాలుగో కర్తవ్యం.

రైతాంగాన్ని అధికోత్పత్తికి ప్రోత్సహించేందుకుగాను అదనపు భూమిశిస్తు చట్టంవంటి ప్రజావ్యతిరేక శాసనాలను ఉపసంహరించుకోవటమూ అత్యవసరం.

ఆర్థిక రంగంలో ఈ చర్యలు తీసుకుంటూ, అన్ని రాజకీయ పార్టీల సహకారాన్ని స్వీకరించటానికి ప్రభుత్వం కృషి చేయాలి. దేశరక్షణ సంఘాలలో కమ్యూనిస్టు పార్టీకి స్థానమిచ్చి, కమ్యూనిస్టు పార్టీ దేశభక్తిని శంకించరాదని కాంగ్రెసు వాదులకు హితవుచెప్పిన మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ నాడార్ ఆదర్శాన్ని ఇతర రాష్ట్ర ప్రభుత్వాలూ, కేంద్ర ప్రభుత్వమూ పాటించాలి.

అలాకాక ఇప్పటికీ కొందరు ఆంధ్ర కాంగ్రెసు నాయకులు ప్రకటనలు చేస్తున్నట్లు. దేశరక్షణ కృషి నుండికమ్యూనిస్టుపార్టిని దూరంగా ఉంచేయత్నం అత్యంతహానికరం

మేము సూచించిన పై కర్తవ్యాలన్నీ అతికనినమైనవి.

నేడు భారత జాతికి జీవన్మరణ సమస్య-అని ప్రధాననెహ్రూ చేసిన హెచ్చరికను నిత్యకార్యాచరణలో ప్రతిబింబించుట కవసరమైనది.

ఈ కనీస చర్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్నప్పుడే చైనా దురాక్రమణ ప్రతిఘటనకు వ్యతిరేకంగా సర్వ సమీకరణ సాధ్యం.

పరిస్థితి రోజు రోజుకు, గంట గంటకు మారుతోంది. ఇందు కనుగుణంగా కాంగ్రెసు నాయకుల అవగాహన, ఆచరణ మారాలి. నిరాధారమైన అనుమానాలకు, పాక్షిక రాజకీయ ప్రయోజనాల సాధనకు ఇది సమయంకాదు. జాతీయైక్య సంఘటన నిర్మాణాని కవసరమైన ఉదాత్తమైన విశాల జాతీయదృష్టిని కాంగ్రెసు నాయకత్వం యిప్పటికైనా ప్రదర్శిస్తుందని ఆశించవచ్చునా?

పెకింగ్, ఢిల్లీలకు ఆసియాఆఫ్రికా ప్రతినిధి వర్గాలు: నాజర్‌కి నుక్రుమా సూచన

కైరో, నవంబరు 19

భారత, చైనాసరిహద్దు యుద్ధాన్ని ఆపివేయించేందుకు పెకింగ్‌కీ, ఢిల్లీకీ ఆసియా - ఆఫ్రికా మధ్యవర్తి ప్రతినిధి వర్గాలను పంపాలని ప్రతిపాదిస్తూ ఘనా అధ్యక్షుడు నుక్రుమా, ఐక్యఅరబ్బు రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్‌కి గతరాత్రి ఒక కొత్తలేఖ పంపారని ఇక్కడ అధికారికంగా తెలిసింది.

భారత, చైనా సంప్రతింపులు జరిగేముందు చైనావారు తమ సేనల్ని సెప్టెంబరు ఎనిమిదికి పూర్వపు స్థానాలకు మరలించాలని నాజర్ ఇటీవల చైనాకు పంపిన ప్రతిపాదనల్లోని అంశంతో నుక్రుమా ఏకీభవిస్తున్నారని కూడా మీవలన తెలుస్తున్నది.

చైనా ప్రధాని చౌ-ఎన్-లై గత రాత్రి నాజర్‌కి మరొక లేఖ పంపారని కూడా తెలుస్తూంది. ఇది భారత, చైనా సరిహద్దు పోరుకి సంబంధించినదే అని, అధికార వర్గాలు తెలిపాయి. కాని అందులోని వివరాలు వెల్లడికాలేదు.

సరిహద్దు యుద్ధాన్ని అంతమొందించేందుకు ఆసియా, ఆఫ్రికాదేశాలు తమ పలుకుబడిని ఉపయోగించాలని చౌ-ఎన్-లై ఈ జాబులో కోరారని దౌత్యవర్గాలవలన తెలుస్తూంది. అయితే అందుకు నిర్దిష్టమైన సూచనలను మాత్రం ఆయన ఏమీ చేయలేదని మీకు తెలుపుతున్నాయి.

ఐక్యఅరబ్బురిపబ్లిక్‌లోని భారతరాయబారి అలీఅమహుస్సేన్ విరాపకార్యాలయం నుండి కైరో తిరిగి వచ్చారు. సరిహద్దు తగాదాలో ఆసియా - ఆఫ్రికా దేశాల మధ్యవర్తిత్వానికై ఆయన వెంటనే ఐక్యఅరబ్బు రిపబ్లిక్ అధికారులతో సమాలోచనాలు ప్రారంభించారు. ఐక్యఅరబ్బు రిపబ్లిక్ విదేశాంగ సహాయ మంత్రి హఫీజ్ ఇస్మాయిల్‌తో సంభాషణలు జరిపిన తరువాత ఆయన, అరబ్బు లీగ్ ప్రధాన కార్యదర్శి ఖాలెద్ హస్సేనుతో మాట్లాడారు.

పాక్షాస్తు ఎవరి స్వాధీనంలో ఉన్న లేఖకు వారు ఇరవై కిలోమీటర్ల వెనక్కి పోవాలని చైనావారు చేసిన సూచన, సూయజ్ యుద్ధం రోజుల్లో, ఈజిప్టు ప్రభుత్వం తన సేనల్ని సూయజ్ కాలువ నుండి పదిమైళ్ళదూరం వెనక్కి తీసుకుపోవాలని బిటన్, ఫ్రాన్సులు చేసిన సూచనలంటిదే అని భారత రాయబారి స్పష్టం చేశారు. ఆ ప్రతిపాదనను అప్పుడు నాజర్ తిరస్కరించారు.

చైనా దురాక్రమణను ఖండిస్తూ తీర్మానం

పశ్చిమబెంగాల్ శాసనసభలో ఏకగ్రీవ ఆమోదం

కలకత్తా, నవంబర్ 19

పశ్చిమ బెంగాల్ శాసనసభ మూడు రోజుల చర్చ అనంతరం, నేడు చైనా దురాక్రమణను ఖండిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఈ తీర్మానాన్ని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ప్రతాప్‌చంద్రచందర్ ప్రతిపాదించారు. సభ్యులంతా లేచి నిల్చొని తీర్మానానికి తమ ఆమోదం తెలియజేశారు

శాసనసభ ప్రతిపక్షనాయకుడు శ్రీ జ్యోతిబాసుతోసహా కమ్యూనిస్టు సభ్యులంతా తీర్మానాన్ని బలపరుస్తూ లేచి నిలుచుండగా సభ్యులు హర్షామోదాలతో చప్పట్లు కొట్టారు.

భారత భూభాగంపై చైనా జరిపిన క్రూరమైనదాడిని ఖండిస్తూ, భారత భూభాగంనుండి చైనా దురాక్రమణదారులను పూర్తిగా తరిమివేసి దేశాన్ని రక్షించుకొనడానికి ఐక్యంగా కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలబడతామంటూ ఆతీర్మానంలో పేర్కొన్నారు.

సహకార విక్రయ శాలలు

5 పట్టణాలలో ప్రారంభించాలని ప్రభుత్వ నిర్ణయం

హైద్రాబాద్, నవంబరు 20

ఆంధ్రప్రదేశ్‌లో ఈఆర్థిక సంవత్సరంలోగా 5 పెద్ద పట్టణాలలో వినియోగ సరకుల సహకార విక్రయశాలలు స్థాపించడానికిరాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సహకార విక్రయశాలల స్థాపనకై కేంద్రప్రభుత్వం మంజూరు చేసిన పదికోట్ల రూపాయాలలో ఆంధ్రకు 2½ లక్షలు కేటాయించారు.

ఈ మొత్తంలో ప్రస్తుతం 5 పట్టణాల్లో మాత్రం ఈ సహకార విక్రయశాలలు ప్రారంభిస్తారు.

50 వేలకు పైబడిన జనాభాగల పట్టణాలలో ఈ సహకార విక్రయశాలలు స్థాపించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినవిషయం పాఠకులకు తెలుసు.

ఇలాంటి పట్టణాలు ఆంధ్రప్రదేశ్‌లో 19 వున్నాయి. మిగతా పట్టణాల్లోవచ్చే ఆర్థికసంవత్సరం ఈ శాలలు స్థాపిస్తారు.

ఈ పథకం వివరాలివి:

ఒక్కొక్క పట్టణానికి కేంద్ర డిపో వుంటుంది. దానికి అనుబంధంగా ప్రతి 2500 మందికి ఒక సహకార విక్రయశాల వుంటుంది. అందులో వస్తువులు కొనదలచినవారు వాటాదార్లుగా చేరాలి.

ఈ పథకం నిర్వహణకు ప్రభుత్వం ఒక జాయింటు రిజిస్ట్రారును నియమించింది.

ఈ సహకార విక్రయశాలలుగాక, యస్. జి. ఓ. లకు వేరే సొసైటీలు ఏర్పాటుచేస్తున్నారు. హైద్రాబాద్‌లో 5 వేల సభ్యత్వంతో ఏర్పాటయిన ఇటువంటి సొసైటీకి ఈ నెలలో ప్రారంభోత్సవం చేయనున్నారు.

జీవన ప్రమాణాన్ని పెంచడమే లక్ష్యం

కేంద్రకమిటీ సమావేశంలో క్రుశ్చేవ్ వివరణ

మాస్కో, నవంబరు 19

ప్రజల జీవనప్రమాణాన్ని పెంచడం, సోవియట్ ప్రజల భౌతిక, ఆధ్యాత్మిక అవసరాలను తీర్చడం సోవియట్ కమ్యూనిస్టుపార్టీ భవిష్యత్ కార్యకలాపాలలో ప్రధాన అంశాలుగా ఉంటాయని పార్టీ కేంద్ర కమిటీ ప్లీనం సమావేశంలో క్రుశ్చేవ్ నేడు అన్నారు.

వాడకపు వస్తువుల ఉత్పత్తిని పెంచడానికి అవసరంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. పరిశ్రమలు మొత్తం మీద బాగానే పని చేస్తున్నాయని, కానీ ఇంకా బాగా పనిచేయడానికి వీలుందని ఆయన అన్నారు.

ఉత్పత్తిని, డిమాండ్‌ను కేంద్రీకరించేయడంలో పెట్టుబడిదారీ దేశాలలోని మంచిని గ్రహించాలని ఆయన కోరారు. పరిశ్రమలు, నిర్మాణ పథకాలు, వ్యవసాయంపై పార్టీ అజమాయిషీని పునర్వ్యవస్థీకరించే ప్రతిపాదనలను ఆయన వివరించారు.

హుజూర్‌నగర్ వైస్ ఛైర్మన్‌గా కమ్యూనిస్టు ఎన్నిక

హుజూర్‌నగర్, నవంబరు 19

హుజూర్‌నగర్ మున్సిపల్ వైస్ ఛైర్మన్‌గా కమ్యూనిస్టు పార్టీకి చెందిన ప్రతిపాదన చేయబడిన శ్రీ దొంతిరెడ్డి వెంకట రెడ్డిగారు యెన్నుకోబడ్డారు. శ్రీ వెంకట రెడ్డిగారితో పాటుచేసిన కాంగ్రెసు అభ్యర్థి అధ్యక్షత్రికి 2 ఓట్లు రాగా, శ్రీ వెంకట రెడ్డిగారికి 10 ఓట్లు వచ్చాయి. ఉపాధ్యక్షుడుగా కమ్యూనిస్టుపార్టీ కౌన్సిలర్ శ్రీ ఆత్కూరు వెంకయ్యగారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. (వి. వి.)

ఒరిస్సాలో మిగ్ విమానాల నిర్మాణం కైస్థలనిర్ణయం

రాజ్యసభలో రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 20

మిగ్ విమానాలను నిర్మించే విమాన ఫ్యాక్టరీ స్థాపనకుగాను ఒరిస్సా రాష్ట్రంలో అనువైన ప్రదేశం యెన్నుకోబడిందని కేంద్రరక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడు రాజ్యసభలో వెల్లడించారు.

ఈ ఫ్యాక్టరీలో కొందు విభాగాలుంటాయనీ, అందులో ఒకటి ఇంజన్లు ఉత్పత్తి చేస్తుందని, మరొకటి తదితర విమాన భాగాలు తయారు చేస్తుందని ఆయన శ్రీ ఎల్ రాగి ద్విజేది ప్రశ్నకు జవాబుగా చెప్పారు. ఇంజన్లు తయారు చేసే విభాగం వ్యవహార పరిశీలనకై, కొందరు ఆఫీసర్లు బరిస్సాకు పంపబడినారని ఆయన తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆ ఆఫీసర్లు ఫ్యాక్టరీ నిర్మాణానికి అనువైన ప్రదేశాన్ని యోచారని, దాని విషయమై కేంద్ర ప్రభుత్వం ఒరిస్సా ప్రభుత్వంతో వివరంగా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతోందని శ్రీ రఘురామయ్య పేర్కొన్నారు.

ఈ ఫ్యాక్టరీ నిర్మాణం వ్యవహారంలో ఇతరుల భాగస్వామ్యం ఏమైనా ఉన్నదా అనిఅడగ్గా, ఇది మిగ్ విమానాల నిర్మాణానికి సంబంధించినదని జవాబు చెప్పారు.

అడిషనల్, ప్లాన్‌లు రాజీనామా

ఇవ్వాలని పశ్చిమ జర్మనీలోని నూరెంబర్గ్‌లో విద్యార్థులు ప్రదర్శనంచేశారు.

యుద్ధపరిస్థితిపై నెహ్రూ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

ముందుకు వచ్చి అస్సాంలో కీలకస్థానం సంపాదించాలని వుందా అని పి. యస్. పి. సభ్యుడు శ్రీ యమ్. యస్. గురుపాదస్వామి ప్రశ్నించగా సభ్యులు అవునుత్మలాడారు.

వైస్ చాన్సలర్ డాక్టర్ జాకీర్ హుసేన్ యిలా అన్నారు: చైనావారు ఏమను కొంటున్నారో ఎవరికైనా చివరికి ప్రధాన మంత్రికైనా ఎలా తెలుస్తుంది?

శ్రీ గురుపాదస్వామి: చైనా పురోగమనాన్ని అడ్డుకోవడం జరిగిందా? లేదా? చైనావారు యింకా ముందుకు వస్తూనేవున్నారా?

శ్రీ నెహ్రూ: చైనావారి పురోగమనాన్ని అడ్డుకోవడం నిలిపివేయడం సహజంగా జరిగింది. చైనా సైనిక దళాల ఉద్దేశ్యమేమిటో నేనుచెప్పలేను. అయితే చాలా చెడుజరుగుతుందనె అనుకొని, అందుకుచూసం తయారై వుండాలి.

శ్రీ ఫరీద్ అన్సారీ (పి. యస్. పి.): భారతరక్షణ నిబంధనలను అతిక్రమించిన వ్యక్తులపై ఎలాంటిచర్యలను తీసుకొన్నారని అడిగారు. నెఫా ప్రాంతాలేగాక అస్సామ్, బీహార్, పశ్చిమ బెంగాల్ ప్రాంతాలుకూడా చైనాభూభాగాలు గావున్న చైనామ్యాపులనుకలత్తాలో అమ్ముతున్నమాట నిజమేనా? చైనా సైనికులను భారతదేశానికి ఆహ్వానించుతూఉన్నట్లూ పాటల సంపుటి ప్రకటితమైన మాట నిజమేనా అని ఆయన ప్రశ్నించారు.

శ్రీ నెహ్రూ: ఈ ప్రశ్నలన్నింటికీ మేము సమాధానం యివ్వలేము. అవన్నీ నాకు తెలియదు. రక్షణ నిబంధనలను ఉల్లంఘించినవారిపైచర్యలుతీసుకోవడం జరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వాలను ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని కోరాం. ఎవరిపై ఎలాంటి చర్యలను తీసుకోవాలో నిర్ణయించుకోవలసింది వారే.

శ్రీ ఎ.డి.మణి (ఇండి) పెకింగ్‌లోని భారతదౌత్య ప్రతినిధి నిన్న చైనా విదేశాంగ కార్యాలయానికి వెళ్లడన్న పత్రికా వార్తనిజమేనాఅని ప్రశ్నించారు. నిజమే అయితే అది ఇప్పుడున్న ప్రమాద పరిస్థితుల్లో మనమనోనిబ్బరాన్ని బలహీనపరచేదిగావుండదా అని ప్రశ్నించారు. ఆయన తనంతట తానుగానే వెళ్ళాడా అని కూడా శ్రీ మణి ప్రశ్నించారు.

శ్రీ నెహ్రూ: భారతదౌత్యప్రతినిధి మన సందేశాన్ని అందజేయడానికి వారి విదేశాంగ కార్యాలయానికి వెళ్ళారు.

తవాంగ్‌ను ఖాళీచేసి వచ్చిన వారికి తిరిగి పునరావాసం కల్పించారా అని ప్రశ్నించగా శ్రీ నెహ్రూ అక్కడ చాలా తక్కువమంది వున్నారనీ, చైనీయులు దానిని స్వాధీనం చేసుకోగానే వారు వచ్చివేశారనీ, వారిని వేరు వేరు శిబిరాల్లోవుంచి, వారి మంచిచెడ్డలను చూస్తున్నామనీ వివరించారు.

వాలాంగ్ స్థితి ఏమిటని ప్రశ్నించగా వాలాంగ్‌కు యిటు వైపున కొద్ది మైళ్ల దూరంలో ముందుకొచ్చిన చైనా సైనికులకు మన సైనికులకూ ఘర్షణలు సాగుతున్నాయిని తెలియజేశారు.

హోటళ్లలో విదేశ కళాకారుల నియామకం

రాజ్యసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, నవంబరు 20

హోటళ్ళలో విదేశాలకు చెందిన కళాకారులను, గాయకులను నియమించడం వలన కలిగే మంచిచెడ్డలను తాము పరిశీలించుతున్నామని సాంకేతిక శాఖా మంత్రి శ్రీ రాజబహదూర్ తెలియజేశారు.

శ్రీ ఆర్. ఆర్. గుప్తా అడిగిన ప్రశ్నకు మంత్రి లిఖితపూర్వకంగా సమాధానమిస్తూ వివిధ హోటళ్ళ యజమానుల నుండీ, భారతదేశంలోని హోటళ్ళ సంఘ ఫెడరేషన్ నుండి అనేక అభ్యర్థనలు వచ్చాయనీ, వాటన్నింటినీ పరిశీలించుతున్నామని చెప్పారు.

సైనికుల సహాయార్థం ఢిల్లీ రెడ్‌క్రాస్ సంస్థకృషి

న్యూఢిల్లీ, నవంబరు 20

చైనా సైనికులతో పోరాడుతున్న సైనికుల నిమిత్తం ఢిల్లీ రెడ్‌క్రాస్ సొసైటీ నేడు బొంతలు, దుప్పట్లు, పుస్తకాలు, పత్రికలు బిస్కట్లు, సిగరెట్లు, మొదలైనవి రు 38 వేల విలువగల వస్తుసామాగ్రిని కేంద్ర పౌరరక్షణ సమితి అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధికి సమర్పించారు.

వీటితోపాటు మరొకరు 5 వేల నగదు కూడా ఆమెకు అందజేశారు.

ఢిల్లీ రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు శ్రీమతి రాజేశ్ నెహ్రూ యీ సందర్భంగా మాట్లాడుతూ అత్యవసర పరిస్థితి కొనసాగినంతకాలం తమ సంస్థ ప్రతి నెలా ఇలాంటి విరాళాలు సంపాదిస్తూనే వుంటుందని చెప్పారు. నగరంలో మొత్తం మంది కార్యకర్తలతో కూడిన 37 కేంద్రాలు యిలాంటి విరాళాలు సేకరించే కార్యక్రమాల్లో నిమగ్నమై వున్నాయని ఆమె అన్నారు.

తమ సంస్థ ఆధ్వర్యాన ముప్పదివేల మంది జూనియర్ వలంటీర్లు దేశరక్షణకై సంసిద్ధంగా వున్నారని ఆమె చెప్పారు.

శ్రీమతి ఇందిరా గాంధీ విరాళం స్వీకరిస్తూ, చైనా దాడివల్ల సైన్యానికే గాక అస్సాం ప్రజలకు విపత్తు యేర్పడిందనీ, అంచేత ప్రజలు ఇప్పటిదాకా తామిస్తూ వచ్చిన నిధులను క్రియారూపంలో పెట్టాలని ఆమె ఉద్బోధించారు.

విజయవాడ కాలేజీ విద్యార్థుల సమ్మె

విజయవాడ, నవంబరు 20

స్థానిక ప్రభుత్వ కళాశాలలో క్యాలండరు కోరకు వసూలుచేసిన నిధి రూ 1,400 లు జాతీయ రక్షణ నిధికి యివ్వాలని చేటికి అయిదురోజులుగా నిరాహార దీక్షను సాగిస్తున్న శ్రీ ప్రేమ సాగర్‌కు సానుభూతిగా నేడు కళాశాల విద్యార్థులు పనిపూట సమ్మె జేశారు.

విద్యార్థుల కోర్కెలను ప్రభుత్వానికి తెలియజేశామనీ, ప్రభుత్వ నిర్ణయం వచ్చేవరకు సమ్మె విరమించమని కోరుతూ విద్యాశాఖ డైరెక్టరు నుండి తంతి వచ్చినట్లు తెలుస్తోంది.

విరమణ

ఈ విషయాన్ని ప్రభుత్వదృష్టికి తెచ్చామని డి. పి ఐ. తెలిపిన మీదట గం. 11-30 కు సమ్మెవిరమించారు.

గుజరాత్ కోటీశ్వరులు మాజీసంస్థానాధిపతులు రక్షణ నిధికి విరాళాలివ్వని పరిస్థితి

అహ్మదాబాద్, నవంబరు 16

శ్రమ జీవులైన కార్మికులు, రైతులు, మధ్యతరగతి ప్రజలు తమ పొట్టకట్టుకొని జాతీయ రక్షణనిధికి విరాళాలు ఇస్తుండగా గుజరాత్‌లోని మాజీసంస్థానాధీశ్వరులూ, మిలు యజమానులూ జాతీయరక్షణనిధికి యథాశక్తితో విరాళాలివ్వడానికి ముందుకు రావడంలేదు.

మాజీ సంస్థానాధీశ్వరులలో సౌరాష్ట్ర మాజీ రాజ ప్రముఖులైన నవనగర్ రాజు, దేవఘర్ బారియా మహారాజు జైదీప్‌సింగ్‌జీ చౌహాన్ - వీరిద్దరూ మాత్రమే తమ రాజభరణాల్లో నూటికి పదిహేను రక్షణ నిధికి విరాళమిస్తామని ప్రకటించారు.

రాష్ట్రంలో అహమ్మదాబాదు మొదలగు కేంద్రాలలోవున్న బడా వ్యాపారులుకూడా జాతీయరక్షణ నిధికి విరాళాలు ప్రకటించలేదు. తాము ఇవ్వవలసిన సొమ్మును గురించి వీరిలో కొంత అభిప్రాయ భేదాలువచ్చాయని తెలుస్తున్నది.

తమ లాభాల్లో నూటికి నాల్గుపాళ్ళు మించింది.

ఈ సహకార విక్రయశాలలుగాక, యస్. జి. ఓ. లకు వేరే సొసైటీలు ఏర్పాటుచేస్తున్నారు. హైద్రాబాద్‌లో 5 వేల సభ్యత్వంతో ఏర్పాటయిన ఇటువంటి సొసైటీకి ఈ నెలలో ప్రారంభోత్సవం చేయనున్నారు.

విరాళంగా ఇవ్వాలని కొందరూ, నూటికి రెండుపాళ్ళే ఇవ్వాలని కొందరూ ఇలా వారిలోవారు వాదోపవాదాలు చేసుకొంటున్నారు. కొంతమంది అసలు ఇంతశాతమని నిర్ణయించరాదని అంటున్నారట అంతమంది మిల్లు యజమానులూ కలసి 1½ కోటి రూపాయలు యివ్వాలని వీరి వాదం.

ఈవాద ప్రతివాదాలవల్ల వీరు రక్షణ నిధికి ఇంతవరకు విరాళాలు ప్రకటించలేదు. రక్షణ నిధికి గుజరాత్ రాష్ట్రం అయిదురోజులు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మిల్లు యజమానులు తిరిగడబ్బు యివ్వకపోతే యింత మొత్తం వసూలు కావటం కష్టమే.

ఇతర వర్గాల నుండి విరివిగా విరాళాలు వస్తున్నాయి. సబర్మతీ జైలులోని ఖైదీలు కూడ నాల్గువేలు పంపించారు. వారు వచే ఆగివారం ఒకపూట భోజనం మానుకొని, అందువల్ల మిగిలే 450 రూపాయలను రక్షణ నిధికి చెల్లించాలని నిర్ణయించారు. 41 మంది ఖైదీలు రక్తదానం కూడా చేశారు.

పారిశ్రామిక శాంతి ప్రాధాన్యంపై శ్రీ నందా

న్యూఢిల్లీ, నవంబరు 19

పారిశ్రామిక యజమానులు, కేంద్ర కార్మిక సంఘాల ప్రతినిధులు ఇటీవల పక్షం రోజుల క్రితం ఆమోదించిన 'పారిశ్రామిక శాంతి' తీర్మానాన్ని కేంద్ర కార్మికశాఖ, పార్లమెంటరీ సంప్రదింపుల సలహా కమిటీ నేటి సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించింది.

సమావేశంలో కేంద్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రసంగిస్తూ, నేటి జాతీయ అత్యవసర పరిస్థితిలో యిందుకు సంబంధించిన వారు ప్రతిపాదించారూ ఈ తీర్మానాన్ని నిమ్కల్పమంగానూ, చిత్తశుద్ధితోనూ అనులు జరపవలసిన అవసరాన్ని నొక్కివక్కాణించారు. గరిష్ఠ పరిమితిలో ఉత్పత్తిని సాధించడం కోసం, ఉత్పత్తి శక్తుల కృషిని సమన్వయం చేయడానికి యేర్పాట్లు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. ఎలాంటి పరిస్థితులలోను, ఉత్పత్తి కార్యక్రమం ఆగిపోవడానికి వీలులేదని ఆయన హెచ్చరించారు. కార్మికులు నిర్మాణాత్మకంగా ఉత్పత్తి పెంపుదలకు శ్రమ తీసుకొన్నందువల్ల, యజమానులు ఈ కార్యక్రమం కుంటుబడటానికి యేలాంటి చర్యలు తీసుకోబోమని హామీ యివ్వాలని కొందరు సభ్యులు నూచించారు.

రష్యా బాంబర్లను పంపివేయడానికి క్యూబాప్రధాని సమ్మతి

కీవెస్ట్, నవంబరు 19

క్యూబాలోని సోవియట్ 'ఇల్యూషిన్-28' బాంబర్ విమానాలను సోవియట్‌కి పంపివేయడానికి తన సమ్మతిని ప్రధాని కాస్ట్రో ఐరాస ప్రధాన కార్యదర్శి యూథాంట్‌కి తెలియజేశారని హవానా రేడియో నేడు ప్రకటించింది.

ప్రపంచదృష్టిని అటు మళ్ళించి ఉంచడానికీ, బలప్రదర్శన విధానానికి ఒక సాకు కిందా, క్యూబా సమస్యా పరిష్కారానికి ఒక అవరోధంగానూ, అమెరికా ప్రభుత్వం ఈ బాంబర్ల సమస్యను ఉపయోగించుకోజూస్తున్నదని కాస్ట్రో, యూథాంట్‌కి రాసిన జాబులో తెలిపారని హవానా రేడియో ప్రకటించింది.

వాషింగ్టన్‌లో అమెరికా విదేశాంగ శాఖ వారిని, కాస్ట్రో లేఖ విషయమై అడుగగా, దానిసంగతి తమకేమీ తెలియదని వారు జవాబు చెప్పారని వాషింగ్టన్ వార్త.

ఓమన్‌నుండి బ్రిటన్ తన సాయుధ బలాలను ఉపసంహరించుకోవాలని సౌదీ అరేబియా డిమాండు చేసింది.

మికోయాన్‌కి క్యూబా అధ్యక్షుని విందు

హవానా, నవంబరు 19

సోవియట్ ప్రథమ ఉపప్రధాని అనస్టాస్ మికోయాన్‌కి క్యూబా అధ్యక్షుడు ఆస్వాల్డో డార్టికాస్ గతరాత్రి విందు చేశారు.

అనస్టాస్ మికోయాన్ కొన్నాళ్లుగా క్యూబాలోఉన్న విషయం పాఠకులకు తెలిసిందే.

"క్యూబా, సోవియట్ దేశాలమధ్య అందంలమైత్రి", శాంతి, ఈ విందులో టోస్టులిచ్చారు. క్యూబాలోని సోవియట్ రాయబారి అలెగ్జాండర్ అలెక్సీయేవ్ కూడా విందులో పాల్గొన్నారు.

పారిశ్రామిక శాంతి ప్రాధాన్యంపై శ్రీ నందా

న్యూఢిల్లీ, నవంబరు 19

పారిశ్రామిక యజమానులు, కేంద్ర కార్మిక సంఘాల ప్రతినిధులు ఇటీవల పక్షం రోజుల క్రితం ఆమోదించిన 'పారిశ్రామిక శాంతి' తీర్మానాన్ని కేంద్ర కార్మికశాఖ, పార్లమెంటరీ సంప్రదింపుల సలహా కమిటీ నేటి సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించింది.

సమావేశంలో కేంద్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రసంగిస్తూ, నేటి జాతీయ అత్యవసర పరిస్థితిలో యిందుకు సంబంధించిన వారు ప్రతిపాదించారూ ఈ తీర్మానాన్ని నిమ్కల్పమంగానూ, చిత్తశుద్ధితోనూ అనులు జరపవలసిన అవసరాన్ని నొక్కివక్కాణించారు. గరిష్ఠ పరిమితిలో ఉత్పత్తిని సాధించడం కోసం, ఉత్పత్తి శక్తుల కృషిని సమన్వయం చేయడానికి యేర్పాట్లు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. ఎలాంటి పరిస్థితులలోను, ఉత్పత్తి కార్యక్రమం ఆగిపోవడానికి వీలులేదని ఆయన హెచ్చరించారు. కార్మికులు నిర్మాణాత్మకంగా ఉత్పత్తి పెంపుదలకు శ్రమ తీసుకొన్నందువల్ల, యజమానులు ఈ

పాక్‌తో సత్సంబంధాలే భారతదేశ లక్ష్యం

లోక్‌సభలో ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 19

భారత - పాకిస్థాన్ సరిహద్దులలో సంఘటనలు నివారించి, సరిహద్దు పొడవునా ప్రశాంతత నెలకొల్పి పాకిస్థాన్‌తో సత్సంబంధాలు కలిగివుండటం, భారత ప్రభుత్వ వాంఛ అని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్ సభలో ప్రకటించారు.

శ్రీ హెచ్. పి. మాథుర్ అడిగిన ప్రశ్నకు జవాబు చెబుతూ, ఆయన భారతదేశం ఈ లక్ష్యంతోనే కృషి చేస్తూ వచ్చిందనీ, సరిహద్దుకు సంబంధించిన నియమాలు, విధానాలూ తయారు చేయబడటమే కాక, అవి అమలుజరపబడుతున్నాయని కూడా శ్రీ నెహ్రూ చెప్పారన్నారు.

రష్యా విజయాలు

సో. యూ. క. పార్టీకి కృశ్చేవ్ నివేదిక

మాస్కో, నవంబరు 18

22 వ సోవియట్ కమ్యూనిస్టుపార్టీ మహాసభ జరిగిన తర్వాత సోవియట్ యూనియన్ ఆంతరంగిక జీవనంలోను, అంతర్జాతీయ వ్యవహారాలలోను గొప్ప విజయాలుసాధించిందని నికిటాక్రుశ్చేవ్ సో. క. పా. కేంద్రకమిటీకి నివేదిక సమర్పించుతూ తెలియజేశారు.

"మహాసభ నిర్ణయాలు, పార్టీ క్రొత్త కార్యక్రమము సాంఘిక అభివృద్ధికి గొప్పగా దోహదమిచ్చాయి"అని ఆయన అన్నారు.

"మన వ్యవహారాలు పూర్తి విజయవంతంగా, లెనినిస్టుసూత్రాలు నిర్దేశించిన మార్గంలో సదుసూ మంచి ఫలితాలను ఇస్తున్నాయని చెప్పవచ్చు."

సప్తవర్ష ప్రణాళికకు పెట్టుకున్న లక్ష్యాలను మించి ఫలితాలను సాధించడం జరుగుతున్నది. మొత్తంమీద పరిశ్రమలు బాగా పనిచేస్తున్నాయి. కాని వాటిని ఇంకా మెరుగుపరచే అవకాశాలున్నాయి.

ఉత్పత్తి సాధనాలను ప్రత్యేకించి అభివృద్ధి చేయాలనే లెనినిస్టు సిద్ధాంతాలను అంటిపెట్టుకొని మన భవిష్యత్తులో కూడా పనిచేయవలసి వున్నది.

"వినియోగవస్తువుల ఉత్పత్తిని పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలి" అని కూడా కృశ్చేవ్ అన్నారు.

అల్జీరియాలో విద్యుచ్ఛక్తి

విదేశీ వ్యాపారం, గనులు జాతీయం

అల్జీర్స్, నవంబరు 19

అల్జీరియాలో విద్యుచ్ఛక్తి, గనులు, విదేశీ వ్యాపారం జాతీయం చేయబడతాయని ప్రధాని బెన్ బెల్లా నేడు ప్రకటించారు. ఆర్థిక వ్యవస్థలోని కీలక రంగాలన్నీ ప్రభుత్వ యాజమాన్యం క్రిందకు తప్పకుండా వస్తాయని ఆయన అన్నారు. కీలక పరిశ్రమలు ఉండే ప్రభుత్వరంగం, ప్రభుత్వానికి వాటా ఉండే ఆర్థప్రభుత్వ రంగం, ప్రైవేటురంగం అనే మూడు రంగాలు దేశంలో ఉంటాయని ఆయన చెప్పారు.

రాజ్యసభలో ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 19

చైనా దండయాత్రను ఎదుర్కొని పోరాడటానికి కావలసిన సహాయాన్నంతనూ మిత్రదేశాలు అడుగుతున్నామని, ఈ విషయంలో ఎటువంటి తటపటాయింపులు లేవని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

"సహాయాన్ని తీసుకుంటున్నాము. ఇక ముందు కూడా తీసుకుంటాం" అని ఆయన అన్నారు.

"ఇదిపూర్తి యుద్ధమే కాక వివిధ కారణాలచే చాలా క్లిష్టమైన యుద్ధం" అని కూడా అన్నారు. "ఇదిచాలా క్రూరమైన విద్రాక్షిణ్యమైన యుద్ధం. అందుచేత దానిని అదే విధంగా ఎందుకున్నాము అందుకుతగ్గ చర్యలు తీసుకుంటున్నాం" అని అన్నారు.

సేలా పర్వత శ్రేణులు చైనా వశమైనాయి అని అంటే భూటాన్‌లోకి చైనీయులు జొరబడ్డారనేనా, అని అడిగిన ఒక ప్రశ్నకు "ఇంతవరకు మనకు తెలిసిన దానినిబట్టి ఎక్కడా భూటాన్‌లో ప్రవేశించలేదు. సేలా పర్వతశ్రేణి ఆక్రమణకు, భూటాన్‌కు ఎట్టి సంబంధమూ లేదు. ఇది నుంచి చైనీయులు జరిగిన దాడి" అన్నారు.

చైనాపై యుద్ధ ప్రకటన చేస్తారా? చైనాలోని మన రాయబార కార్యాలయాన్ని ఇక్కడ చైనా రాయబార కార్యాలయాన్ని మూసివేస్తారా? అన్న ప్రశ్నలకు శ్రీ నెహ్రూ సమాధానం చెబుతూ "ఈ సందర్భంలో అటువంటి విషయాలను ఆలోచించాలి. ఈ యుద్ధ కక్షిపాగిరడానికి అట్టి చర్య సాయపడుతుందా లేదా అని ఆలోచించాలి. దీనిని తప్పక పరిశీలించుతాము" అన్నారు.

ఆస్ట్రేలియా సహాయం పొందడానికి యత్నించలేదని పత్రికలలో వెలువడ్డ వార్తలనుగురించి అడుగగా "ఆస్ట్రేలియాను సాయం కోరామనీ, అయితే పెద్ద ఎత్తున అడగలేదనీ ఎందుకంటే అమెరికా, ఇంగ్లండు మున్నగు పెద్ద దేశాలనుండి, వీలైనంతవరకు ఫ్రాన్స్‌నుండి ఎక్కువగా పెద్ద యెత్తున సహాయం వస్తుందని" అన్నారు.

సత్తెనపల్లి సమితి అధ్యక్షుని ఎన్నిక

సత్తెనపల్లి, నవంబరు 17

గుంటూరుజిల్లా సత్తెనపల్లి పంచాయతీ సమితికి శ్రీ మానికొండ నరసింహారావుగారు (అమీనాబాద్ పంచాయతీ అధ్యక్షులు) అధ్యక్షులుగా ఎన్నుకొనబడ్డారు. ఉపాధ్యక్షులుగా బొల్లవరం పంచాయతీ అధ్యక్షులు శ్రీ కంది సుబ్బారెడ్డిగారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

శ్రీ మానికొండ నరసింహారావుగారికి 17 ఓట్లు, వారితో పోటీ చేసిన శ్రీ పోపూరి వెంకటేశ్వర్లు (గుజ్జనపూడి పంచాయతీ అధ్యక్షులు)గారికి 12 ఓట్లు వచ్చినవి. అధ్యక్షులు ఇద్దరూ ఓటింగులో పాల్గొనలేదు. ఈ ఎన్నికను ఆర్.డి.ఓ. ఎస్. సుబ్బారాయుడుగారు జరిపారు.

అధ్యక్ష ఉపాధ్యక్షులను పట్టణములో ఊరేగించారు.

బల్గేరియా కొత్తప్రధాని

లండన్, నవంబరు 19

బల్గేరియా ప్రధాన మంత్రిగా టొడోర్ జివ్కొవ్ నేడు ఏకగ్రీవంగా ఎన్నికైనారని బల్గేరియా వార్తాసంస్థ ప్రకటించింది.

బొంబాయిలోని మతసన్నిహిత సంస్థలో మాట్లాడుతూ శ్రీ పాటిల్ చైనాను ఖండించారు.

చుసుల్ విమానాశ్రయంపై చైనా ఫిరంగికాల్పులు

న్యూఢిల్లీ, నవంబరు 19

బొండిలా కేంద్రం చైనాసైన్యాల వశంకాకపూర్వమే అక్కడ ఉన్న 2 వేలమంది జనాభాను కాళీచేశారు. మన సైన్యాలు సేలా పర్వతశ్రేణులనుండి బొండిలా దిక్కుగా రావడానికి, బొండిలోని మన సైన్యాలతో కలవడానికి యత్నిస్తున్నాయి. లడక్‌లోని చుసుల్ విమానాశ్రయంపై చైనా సేనలు ఫిరంగి కాల్పులు సాగిస్తున్నాయి.

సేలా పర్వతశ్రేణినుండి తేజపూర్ 100 మైళ్ళలో ఉంది.

లోహిత్ సరిహద్దు డివిజన్‌లోని వాలాంగ్‌కు దక్షిణంగా మన సైనికులు చైనాసైనికులతో సంఘర్షించుచూనే ఉన్నారు. ప్రతిఅంగుళంకొరకు ఇక్కడ భీకరయుద్ధం సాగుతోంది.

సుబాన్సిరి డివిజన్‌లో 20 మంది చైనీయులు తాక్సింగ్‌కు తూర్పున ఒక భారత గస్తీదళం మీద దాడి చేశారు. ఇది లాంగ్లూకు 25 మైళ్ళ దూరంలో ఉంది. శత్రువుకు చాలా నష్టాలు కల్గించిన తరువాత భారత గస్తీదళం తిరిగి తన స్థావరానికి చేరుకుంది.

లడక్ ప్రాంతంలో

చైనా దాడిగురించి తెలుస్తున్న వివరాలనుబట్టి లడక్‌లోని చుసుల్ వద్దముందు శ్రేణి స్థావరాలలో ఒక దానిపైనుండి వరుసగా మూడుసార్లు చైనా సైనికులు దాడులు చేశారు. ఈ దాడులన్నింటిని మన సైనికులు తిప్పికొట్టారు. ఇంకా ఈ స్థావరం మన సేనల చేతుల్లోనే ఉంది. శత్రువుకు చాలా నష్టాలు కలిగాయి. భారతీయ సైనికులు 35 మంది మరణించారు. అందులో ఫిరంగి దళానికి నాయకత్వం వహించి పడుతున్న సైనికోద్యోగికూడా మరణించారు.

చుసుల్ వద్ద రెండవ గస్తీ కేంద్రంపై చైనా సైనికులు నిన్న దాడి జరిపారు. చాలాగంటలు పోరాడిన తరువాత ఈ గస్తీ కేంద్రం చైనీయుల వశమైంది.

చుసుల్ విమానాశ్రయం

చుసుల్ విమానాశ్రయంపై అనేకసార్లు ఫిరంగి బాంబులు చేసినా తనకు తెలిసినంతవరకు ఆ విమానాశ్రయం పూర్తిగా పెడిపోలేదని మన రక్షణశాఖ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

"చుసుల్ ఇంకా మన చేతుల్లోనే ఉంది"అని రక్షణశాఖప్రతినిధి చెప్పారు.

లడక్‌లోని సాంగార్ ప్రాంతానికి చైనీయులు కొత్తసైన్యాలను దింపుతూ కనపడ్డారు. మన ఫిరంగి దళాలు శత్రు కేంద్రాలపై తీవ్రంగా కాల్పులు జరిపి చాలా నష్టపరిచాయి.

దాదాపు 50 వేలమంది సైనికులుగల నాలుగు బ్రిగేడ్‌లతో చైనా సైన్యం సేలాపై దాడిచేసింది. శనివారం రాత్రి సేలా స్థావరంనుండి మన సైన్యాల ఉపసంహరణ జరిగింది. ఉపసంహరణకు ముందుదెబ్బ కాముకొంటూనున్న సైన్యాలు వీలోచితంగా పోరాడాయి. ఈ సైన్యాలు ఇప్పుడు బొండిలాలో పున్న మన సైనిక దళాలతో కలవడానికి యత్నిస్తున్నాయి. సేలానుండి బొండిలాకు వచ్చేరోడ్డును చైనాసేనలు ఛేదించినప్పటికీ బొండిలాను ఉత్తరంగా చైనీయులు పెద్ద గండికొట్టినప్పటికీ బొండిలా వైపు భారత సైన్యాలురావడానికి నిశ్చయించుకున్నాయి.

దిరాంగ్ ధాంగ్ గ్రామం ఇంకా మన సైనికుల చేతుల్లోనే ఉంది. ఇది బొండిలాకు 18 మైళ్ళలో ఉంది - దిరాంగ్ ధాంగ్‌కు బొండిలాకు మధ్య రోడ్డును చైనీయులు ఛేదించారు.

మొత్తం రంగం అంతటా నాలుగు డివిజన్లు అంటే 80 వేల సైనికులు చైనావారివంతలో దింపింది.

ఏడెన్‌లో కార్మికసమ్మె

ఏడెన్, నవంబరు 19

ఏడెన్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు పిలుపు మేరకు సమ్మెలో జరిగిన కార్మికులు నేడు ఒక రోజు సమ్మె జరిపారు.

ఏడెన్‌ను దక్షిణ అరేబియా సమాఖ్యలో చేర్చాలని బ్రిటన్ చేసిన ప్రతిపాదనకు వ్యతిరేకంగానూ, కార్మిక సంఘాల నాయకులను ప్రవాసం పంపించినందుకు, ప్రజా ప్రదర్శనలను నిషేధించినందుకు నిరసనగానూ ఈ సమ్మె జరిగింది. సమ్మె జరిగినకాలంలో బ్రిటిష్ సైన్యానికి చెందిన రేడియో కార్లు, ఏడెన్ పోలీసు వ్యాన్లు వీధుల్లో తిరిగాయి.

చైనాదురాక్రమణచర్య ప్రపంచానికే విపత్కరం

ప్రధాని నెహ్రూ రేడియో ప్రసంగం, భారతదేశంచివరివరకు పోరాడుతుందనిఉద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబరు 19

ఈశాన్య ప్రాంతంలోని కామెంగ్‌డి విజన్ ప్రధాన కేంద్రం బొండిలా పతనమైంది అని ప్రధాని నెహ్రూ నేడు ఆలిండియా రేడియో ఢిల్లీ కేంద్రంద్వారా ప్రకటించారు. చైనా దండయాత్ర అస్సామ్‌కు, భారతదేశానికేగాక, ఆసియాకు, యావత్తు ప్రపంచానికి కూడా విపత్కరంగా పరిణమించిందని శ్రీ నెహ్రూ అన్నారు.

భారతదేశం తుదకంటా పోరాడితీరుతుందనీ, అంతిమఘట్టంలో విజయం భారతదేశానిదేననీ శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రత్యేకంగా దేశిన ఈ రేడియో ప్రసంగంలో శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు:

"లోహిత్ డివిజన్‌లో వాలాంగ్ పతనం కావడం, లాంగ్ వద్ద సేలా పర్వతశ్రేణి చైనా సేల వశంకావడం కిటికీలో బొండిలా పట్టణంకూడా పడిపోయింది. అయినప్పటికీ మనం చైనా పెట్టే మరతులకు అంగీకరించబోము. కొన్ని అపజయాలు, కొన్ని అవాంతరాలు జరిగినందున మనం కొంచెం భయపడినట్లు వారు భావించుతూ ఉండవచ్చు.

లడక్ ప్రాంతంలో చుసుల్ పై కూడా చైనా సైన్యాలు దాడి చేస్తున్నాయి. ఇంతవరకు వారిని అక్కడ నిలబెట్టి పోరాడుతున్నాము.

అస్సాం ప్రజలకు అన్నిరకాల సహాయం అందజేస్తామని తెలియజేస్తున్నాము చైనా సాధించిన ఈ తాత్కాలిక విజయాలుమనం దిగ్భ్రమ చెందవద్దని కోరుతున్నాను. "తుదికంటా పోరాటం సాగిస్తాము. అంతిమ విజయం మనదే"

ఇప్పుడు జరుగుతున్న వినయాలు చాలా తీవ్రమైనవి, చాలా విచారకరమైనవికూడా. అస్సాంలోని మన మిత్రులు ఇప్పుడు ఏ విధంగా భావించుతున్నారో నాకు తెలుసు. యించుమించు వారి వాకిలి గుమ్మంలో ఇప్పుడు ఈ సంఘటనలు జరుగుతున్నాయి. అస్సాం ప్రజలకు చేయవలసిన సహాయమంతా చేస్తున్నామని వారికి తెలియజేయవలిచాను.

చైనా దాడి ఒక విపత్కరమైన విషయం. అది అస్సాంకు భారతదేశానికేగాక ఆసియాకు, ప్రపంచానికి కూడా విపత్కరమైనది. మన స్వాతంత్ర్యానికి భిన్నంగా విదేశీయులు ఆధిపత్య దండయాత్రకు ఒప్పుకోబోమనీ, ఎంతమాత్రం సహించబోమని ప్రజలు ప్రతిజ్ఞ చేయాలి" అని శ్రీ నెహ్రూ విజ్ఞప్తి చేశారు.

సత్వర సహాయం అందజేసిన అమెరికా, బ్రిటన్‌లకు శ్రీ నెహ్రూ కృతజ్ఞత తెలియజేశారు. ఇంకా ఎక్కువ సహాయం మనకు అవసరమనీ అందుకు కూడా వారిని అడిగామనీ అన్నారు. ఈ సహాయాన్నంతనూ విని యోగించుకుంటామనీ ఎందుకంటే ఇది జీవన్మరణ పోరాటమని అన్నారు. ఇంకా ఇలా అన్నారు:

"మనం ఆడుతున్నది ఒక ఆట కాదు, ఇది చావు బ్రతుకుల ఆట, మన జాతి చావు, బ్రతుకుల సమస్య. లక్షలాది ప్రజల జీవన్మరణ సమస్య. ఏది ఏమైనప్పటికీ మనం ముందుకే పోతున్నాము మన లక్ష్యం సరియైనది, న్యాయమైనది, గెల్చి విజయం మనదే నన్న విశ్వాసముతో ముందుకు పోతున్నాం"

నేను అస్సామ్ ప్రజలకు అభినందనాలు పంపుతున్నాను. ముఖ్యంగా ఈశాన్య సరిహద్దు ప్రాంతంలోని వారికి అభినందనాలు పంపుతున్నాను. యావత్ భారతదేశం తుదకంటా పోరాడితీరుతుందని, అంతిమఘట్టంలో విజయం భారతదేశానిదేననీ శ్రీ నెహ్రూ అన్నారు.

భారతదేశం తుదకంటా పోరాడితీరుతుందనీ, అంతిమఘట్టంలో విజయం భారతదేశానిదేననీ శ్రీ నెహ్రూ అన్నారు. భారతదేశానికేగాక, ఆసియాకు, యావత్తు ప్రపంచానికి కూడా విపత్కరంగా పరిణమించిందని శ్రీ నెహ్రూ అన్నారు.

ఈశాన్య ప్రాంతంలోని కామెంగ్‌డి విజన్ ప్రధాన కేంద్రం బొండిలా పతనమైంది అని ప్రధాని నెహ్రూ నేడు ఆలిండియా రేడియో ఢిల్లీ కేంద్రంద్వారా ప్రకటించారు. చైనా దండయాత్ర అస్సామ్‌కు, భారతదేశానికేగాక, ఆసియాకు, యావత్తు ప్రపంచానికి కూడా విపత్కరంగా పరిణమించిందని శ్రీ నెహ్రూ అన్నారు.

భారతదేశం తుదకంటా పోరాడితీరుతుందనీ, అంతిమఘట్టంలో విజయం భారతదేశానిదేననీ శ్రీ నెహ్రూ అన్నారు.

దురాక్రమణను తిప్పికొట్టి విజయం సాధించుతాం

లక్షమంది హాజరైన బొంబాయి సభలో కొత్తరక్షణమంత్రి శ్రీ చావన్ ఉద్ఘాటన

బొంబాయి, నవంబరు 19

"చైనీయులను భారతి భూభాగం నుండి తరిమివేయడంలో భారతదేశం విజయం పొందకపోతే లక్షలాది ప్రజలకు జీవితంలో అన్ని విలువలపై విశ్వాసం నశించుతుంది." అని భారత రక్షణశాఖ నూతన మంత్రిగా నియమించబడిన శ్రీ వై. బి. చావన్ నేడిక్కడ లక్షమంది హాజరైన సభలో అన్నారు.

భారతదేశ శాంతి వాంఛను ఒక బలహీనతగా తీసుకొని చైనా దాడి చేసిందని, ఈవిద్రోహం కనుక విజయంపొందితే జీవితంలో అన్ని విలువలపైన ప్రజల విశ్వాసం పోతుందని ఆయన అన్నారు. మహాత్మాగాంధీ మనకు బోధించిన సత్యం, అహింసా సూత్రాలను మనం ఇన్నాళ్ళుగా అనుసరించి నందుకు విచారపడనక్కరలేదు. మనం ఈ సూత్రాలను అనుసరించడమంటే దురాక్రమణకు తలఒగ్గడమని కాదు. ఆత్మగౌరవానికి మచ్చ తెచ్చుకోవడం కాదు. దురాక్రమణదారుని ఎదుర్కొని పోరాడతాం. విజయం సాధించి తీరుతాము" అని చావన్ హర్షధ్వనాలమధ్య ప్రకటించారు.

"చైనా 70కోట్ల జనాభా కల్గిదేశం. అధిక సంఖ్యలోవచ్చి ఆక్రమించుకోవడమే చైనా ఎత్తుగడ. అందుచేత ఈ పోరాటం దీర్ఘకాలం సాగుతుంది. చాలా కష్టాలతో కూడుకొని ఉంటుంది. పూర్తికే నిరాదాలు యిచ్చి లాభంలేదు. శత్రువు బలం గుర్తించాలి. పరిస్థితియుద్ధంలో 9 లక్షల గాజులు పగిలిపోయాయి. (అంటే 9 లక్షలమంది తమ భర్తలను పోగొట్టుకొన్నారు) యింటికొక పురుషుడు ఆహుతి అవడానికి సిద్ధంగా ఉన్నాడా? ప్రతి స్త్రీ తన చేతిగాజులు పోగొట్టుకోడానికి సిద్ధంగా ఉందా? అని అడుగుతున్నాను. "అని చావన్ ఆవేశపూరిత లక్షల కంఠాలు ఒక్కసారిగా "సిద్ధమే"అని అన్నాయి.

విజయవాడలో కూరగాయల అధిక ధరలు

విజయవాడ, నవంబరు 19

వారానికి ఒకసారి గాని, లేక రెండు సార్లుగాని పట్టణంలో సంతలు ఏర్పాటు చేయాలని సబ్ కలెక్టరును కోరుతూ స్థానిక న్యాయవాదుల సంఘ కార్యవర్గం తీర్మానించింది.

ధరలు పెంచకుండా కూరగాయల వర్తకులను హెచ్చరించవలసిందిగా కూడా సబ్ కలెక్టరును కోరారు.

అవసర వస్తువులు ముఖ్యంగా కూరగాయల ధరలు విపరీతంగా పెరిగాయనీ, ప్రక్కనున్న జిల్లాలలో మామిడిగా యీ పట్టణంలో సంతలు లేకపోవటం దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు.

గోవల్ల విడుదల

రాజ్యసభలో డిప్యూటీ మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 20

గోవా విముక్తి ముందు పోర్చుగీస్ వారిచే అరెస్టుచేయబడిన గోవసులందరినీ విడుదలచేశామనీ, వారు భారతదేశానికి తిరిగి వచ్చారని చేడు రాజ్యసభలో విదేశాంగ వ్యవహారాల డిప్యూటీమంత్రి శ్రీ జి సేషసింగ్ ఒకప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

అయితే గోవా విముక్తి పూర్వం లిస్బన్‌లోవున్న ఇద్దరుగోవసు అరెస్టు చేయబడ్డారని భారతప్రభుత్వానికి బత్తమాలం పొందనీ, లిస్బన్‌లోని బిక్కఆరబ్బు రిపబ్లిక్ రాయబారిద్వారా సాధ్యమైనంత త్వరలో వారిని విడుదల చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని వారు చెప్పారు

అస్సాంనుండి అమెరికన్ల తరలింపు

కలకత్తాలో అమెరికా దౌత్యకార్యాలయం ఆదేశం

న్యూఢిల్లీ, నవంబరు 20

అస్సాం రాష్ట్రంలో నివసిస్తున్న అమెరికా పౌరులు ఆ రాష్ట్రాన్ని విడిచి వెళ్లాలని ఆదేశింపబడ్డారని భారతదేశంలో అమెరికా రాయబార కార్యాలయ ప్రతినిధి ఒకరు చేడిక్కడచెప్పారు.

కలకత్తాలో అమెరికా దౌత్య కార్యాలయ ప్రధానఉద్యోగి విలియం టాప్పర్ ఈ ఉపసంహరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు.

అస్సాంరాష్ట్రంలో బ్రహ్మపుత్రానది ప్రాంతంలో నేడున్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా కలకత్తాలోని తమ దౌత్య కార్యాలయ ప్రధానాధికారి ఈ చర్య తీసుకొన్నారని ఆయన చెల్లడించారు.

అస్సాంలో 220 మంది అమెరికన్లు వున్నారట.

టెలిప్రింటర్ల తయారీ

న్యూఢిల్లీ, నవంబరు 20

ప్రభుత్వ యాజమాన్యానగల హిందూస్థాన్ టెలిప్రింటర్ల కర్మాగారం దిగుమతి చేసుకొన్న భాగాలనుండి 276 టెలిప్రింటర్లను సమకూర్చి వాటి అమ్మకం ద్వారా 1961 - 62 లో 80 లక్షల రూపాయలకు పైగా సంపాదించింది.

టెలిప్రింటర్ విడిభాగాలను కూడా హిందూస్థాన్ టెలిప్రింటర్ ఫ్యాక్టరీ ఇప్పుడు తయారుచేయడం ప్రారంభించింది

కార్మిక సమస్యలపై త్రైపాక్షిక సభ

ప్రభుత్వానికి ఎ. పి. టి. యు. సి. నాయకుల సూచన

చైనా దురాక్రమణను వ్యతిరేకంగా సమీకృతులైన కార్మికులకు అభినందనలు

హైదరాబాద్, నవంబరు 19

చైనా దురాక్రమణను వ్యతిరేకంగా ఉదాత్తమైన, దేశభక్తియుతమైన చొరవను చూపినందుకు, సరిహద్దుల్లో పరిస్థితి క్షీణించినందుకు కార్మికులను అభినందిస్తూ ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మక్దూం మొహియుద్దీన్, కార్యదర్శి శ్రీ కె. యల్. నరసింహం నేడొక ప్రకటన చేశారు. ఉత్పత్తిని పెంచడం, పారిశ్రామిక శాంతి కాపాడడం, పరిస్థితిని ఎదుర్కొనడానికి తగిన యంత్రాంగాన్ని రూపొందించడంవంటి సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర స్థాయిలో త్రైపాక్షిక సమావేశం ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

వారి ప్రకటన పూర్తి పాఠం ఇది: "సరిహద్దులపై చైనా దురాక్రమణను వ్యతిరేకంగా ఉదాత్తమైన, దేశభక్తియుతమైన చొరవను చూపినందుకు పరిస్థితి క్షీణించినందుకు కార్మికులను ఎ. పి. టి. యు. సి. అభినందిస్తోంది. దేశ ప్రాదేశిక సమైక్యత రక్షణ కోసం, గౌరవం కోసం ప్రధాని నెహ్రూ వెనుక ఐక్యం కావలసిందిగా కార్మికులను, యూనియన్లను వారి అనుబంధాలు ఏవైనప్పటికీ కోరుతున్నది.

కార్మికులు, యూనియన్ల రక్షణనిధికి విరాళాలివ్వడం, రక్షణ బాండ్లలో పెట్టుబడి పెట్టడం, రక్తదానం చేయడం కొనసాగిస్తానని ఎ. పి. టి. యు సి. విశ్వసిస్తున్నది. అలాగే ప్రజా స్వచ్ఛంద దళాలలో చేరతారని నమ్ముతున్నది.

ఉత్పత్తిని, సామర్థ్యాన్ని పెంచడానికి యజమానులు, యూనియన్లు సక్రమమైన చర్యలను త్వరితంగా తీసుకోవాలి. ఈ క్లిష్టకాలంలో కార్మికులు సమ్మెలు చేయకుండా ఉండడం అవసరం. కాని కార్మికుల న్యాయమైన కోర్కెలను అణచివేసే ప్రశ్నలేదు. కోర్కెలను త్వరితంగా పరిష్కరించే యంత్రాంగాన్ని రూపొందించడమే నేటి ఆవశ్యకత.

ధరలు అసాధారణ విపరీతంగా పెరుగుతున్నాయని ఎ. పి. టి. యు సి విచారంతో గమనించింది. ధరల పెరుగుదల అరికట్టడానికి, కనీస వేతనాన్ని జీవన వ్యయసూచీలో కలపడానికి, కార్మికుల ఆర్థిక యిబ్బందులు తరించడానికి చర్యలు తీసుకోవాలి. ధరలతోపాటు లాభాలు పెంచుకోవడానికి, దోపిడీని తీవ్రంచేయడానికి వ్యాపారులు, పెట్టుబడిదారులు జాతీయ అత్యవసర పరిస్థితిని వినియోగించుకోకుండా చూడాలి.

మన రాష్ట్రంలోని ఈ ప్రముఖ కార్మికసంస్థను ప్రజారక్షణసంఘంలో చేర్చుకోకపోవడాన్ని ఎ. పి. టి. యు. సి. విచారంతో గమనించింది. ఉత్పత్తిని పెంచడానికి, దేశ రక్షణ కృషికి ఇంతటి నిర్మాణాత్మకమైన కార్మిక సంస్థ ఇస్తున్న సహకారాన్ని నిరాకరించినట్లవుతుందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము"

త్రైపాక్షిక సమావేశ ఆవశ్యకత

"ఉత్పత్తిని పెంచడం, పారిశ్రామిక శాంతిని కాపాడడం, పరిస్థితిని ఎదుర్కొనడానికి తగిన యంత్రాంగాన్ని రూపొందించడంవంటి సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర స్థాయిలో త్రైపాక్షిక సమావేశం ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

వారి ప్రకటన పూర్తి పాఠం ఇది: "సరిహద్దులపై చైనా దురాక్రమణను వ్యతిరేకంగా ఉదాత్తమైన, దేశభక్తియుతమైన చొరవను చూపినందుకు పరిస్థితి క్షీణించినందుకు కార్మికులను ఎ. పి. టి. యు. సి. అభినందిస్తోంది. దేశ ప్రాదేశిక సమైక్యత రక్షణ కోసం, గౌరవం కోసం ప్రధాని నెహ్రూ వెనుక ఐక్యం కావలసిందిగా కార్మికులను, యూనియన్లను వారి అనుబంధాలు ఏవైనప్పటికీ కోరుతున్నది.

కార్మికులు, యూనియన్ల రక్షణనిధికి విరాళాలివ్వడం, రక్షణ బాండ్లలో పెట్టుబడి పెట్టడం, రక్తదానం చేయడం కొనసాగిస్తానని ఎ. పి. టి. యు సి. విశ్వసిస్తున్నది. అలాగే ప్రజా స్వచ్ఛంద దళాలలో చేరతారని నమ్ముతున్నది.

ఉత్పత్తిని, సామర్థ్యాన్ని పెంచడానికి యజమానులు, యూనియన్లు సక్రమమైన చర్యలను త్వరితంగా తీసుకోవాలి. ఈ క్లిష్టకాలంలో కార్మికులు సమ్మెలు చేయకుండా ఉండడం అవసరం. కాని కార్మికుల న్యాయమైన కోర్కెలను అణచివేసే ప్రశ్నలేదు. కోర్కెలను త్వరితంగా పరిష్కరించే యంత్రాంగాన్ని రూపొందించడమే నేటి ఆవశ్యకత.

ధరలు అసాధారణ విపరీతంగా పెరుగుతున్నాయని ఎ. పి. టి. యు సి విచారంతో గమనించింది. ధరల పెరుగుదల అరికట్టడానికి, కనీస వేతనాన్ని జీవన వ్యయసూచీలో కలపడానికి, కార్మికుల ఆర్థిక యిబ్బందులు తరించడానికి చర్యలు తీసుకోవాలి. ధరలతోపాటు లాభాలు పెంచుకోవడానికి, దోపిడీని తీవ్రంచేయడానికి వ్యాపారులు, పెట్టుబడిదారులు జాతీయ అత్యవసర పరిస్థితిని వినియోగించుకోకుండా చూడాలి.

మన రాష్ట్రంలోని ఈ ప్రముఖ కార్మికసంస్థను ప్రజారక్షణసంఘంలో చేర్చుకోకపోవడాన్ని ఎ. పి. టి. యు. సి. విచారంతో గమనించింది. ఉత్పత్తిని పెంచడానికి, దేశ రక్షణ కృషికి ఇంతటి నిర్మాణాత్మకమైన కార్మిక సంస్థ ఇస్తున్న సహకారాన్ని నిరాకరించినట్లవుతుందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము"

దురాక్రమణను ఓడించేందుకు ఐక్యం కండి :

కార్మిక వర్గానికి ఎ. ఐ. టి. యు. సి. పిలుపు

న్యూఢిల్లీ, నవంబరు 19

దేశ భౌగోళిక సమగ్రతను కాపాడడం, దురాక్రమణను ఓడించడం అనే మహత్తర కర్తవ్యాల నిర్వహణకు కార్మికవర్గంలోని అన్ని తరగతులు ఐక్యంగా నిలవాలని అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జనరల్ కౌన్సిల్ విజ్ఞప్తి చేసింది.

రెండు రోజులుగా జరుగుతున్న కౌన్సిల్ సమావేశంనిన్న ముగిసింది. నవంబరు 8 న ఢిల్లీ త్రైపాక్షిక సమావేశంలో జరిగిన పారిశ్రామిక సంధానకౌన్సిల్ ప్రతిపాదించింది. కౌన్సిల్ తీర్మానాలు నేడు పత్రికలకు విడుదల చేయబడ్డాయి.

సరిహద్దులపై పోరాడుతున్న సైనికులను కౌన్సిల్ ఒక తీర్మానంలో అభినందించింది.

దేశభక్తి చాటే ప్రదర్శనలలో ఉత్సాహపూరితంగా పాల్గొన్నందుకు, జాతీయ రక్షణనిధికి విరాళాలు సేకరించినందుకు, జాతీయ రక్షణకృషికి ఇతర విధాల తోడ్పడినందుకు కార్మికులను హృదయపూర్వకంగా తీర్మానం అభినందించింది.

సెప్టెంబరు 8 కి ముందున్న స్థానాలకు చైనావారు ఉపసంహరించుకోవడం సంప్రతింపులు జరుపుతామని ప్రధాని నెహ్రూగారు తీసుకొన్న వైఖరిని కౌన్సిల్ మరొక తీర్మానంలో బలపరచింది.

భారతదేశం శాంతి కాముక మన తటస్థ, వలస వ్యతిరేక దేశం. స్నేహంగా ఉన్న ఇలాంటి పొరుగుదేశంతో సరిహద్దు వివాదాన్ని పరిష్కరించడానికి సాయుధ బలాన్ని వాడాలంటే పోరాడిన దేశం ప్రజాభిప్రాయం కోరగలదని విశ్వాసమని కౌన్సిల్ మరొక తీర్మానంలో తెలిపింది.

తన దురాక్రమణను సమర్థించుకోవడానికి చైనావారు చేసిన వాదనలను, ముఖ్యంగా భారత ప్రభుత్వం అమెరికా సామ్రాజ్య వాదానికి కీలుబొమ్మగా ఉన్నదని చేస్తున్న ప్రచారాన్ని తీర్మానం ఖండించింది.

ఆ తీర్మానం ఇంకా ఇలా ఉన్నది: "భారతదేశ పరిస్థితిని స్వభావాన్ని ఈ విధంగా తప్పుగా, వక్రంగా చిత్రీకరించడం ప్రస్తుత విషాద సంఘర్షణకు దారితీసుమేగాక భారత దేశంలోని మిత్రులకు అభివృద్ధి నిరోధక పార్టీలకు, గ్రూపులకు బలాన్ని చేకూర్చింది.

"చైనా దురాక్రమణను అవకాశంగా తీసుకొని ఈ అభివృద్ధి నిరోధ శక్తులు శాంతి, తటస్థత్వాలతో కూడుకొన్న భారత విదేశాంగ విధానాన్ని తలక్రిందులు చేయడానికి, మన దేశాన్ని సామ్రాజ్యవాద శిబిరంలో

రేడియో

గురువారం, నవంబరు 22
శక 1854, మార్గశిర 1

విజయవాడ

357.1 మీ (840 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాత్; 6-35 భక్తిరంజని: త్యాగరాజ సంప్రదాయ కీర్తనలు; 6-55 ప్రసారాలు; 7-0 తె. వా; 7-15 సంగీతశిక్షణ; 7-30 మహారాజపురం విశ్వనాథ అయ్యర్; 8-0 ఆం వా; 8-15 హిం. వా; 8-30 ఎ. కణ్ణన్ : వేణువు; 9-0 సమాప్తి.

మధ్యాహ్నం. 11-30 (రాష్ట్ర) గానం; 11-40 మా: పాఠశాలలకు: రాజులు రాణులు-విక్టోరియా ప్రసంగం; 12-10 గానసుధ; 12-30 హెచ్; 1-0 వేణువు; 1-30 లలిత సంగీతం; 1-50 తె. వా; 2-0 వాతావరణ సూచన, సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రసా. వా; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 హెచ్ 8; 7-45 మ. 8; 8-30 రేడియో న్యూస్ రీల్ - ఢి 8; 8-40 లలిత సంగీతం; 8-55 ఈ రోజు పార్లమెంటు సమీక్ష; 9-0 ఆం. వా; 9-15 ఫీల్మ్ సంగీతం; 9-30 ఆంగ్లమున ఢి. 8; 10-0 సంగీత రూపకములు మండే పాటలు; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాత్; 6-35 వి. 8; 6-55 కార్యక్రమ వివరణ; 7-0 తె. వా; 7-15 వి. 8; 7-30 సంగీత పరిచయ కార్యక్రమం; 7-45 భజన్; 8-0 ఆం. వా; 8-15 హిం వా; 8-30 విజయవాడ వలె; 9-0 సమాప్తి.

మధ్యాహ్నం: 11-40 మా: పాఠశాలలకు; 12-10 మా: పాఠశాలలకు [ఉర్దూ]; 12-30 కార్మికులకు: కన్నడ జీవులం మేము కార్మికులం - సంగీత రూపకం; 1-0 స్త్రీల కార్యక్రమం (ఉర్దూ); 1-30 లలిత్ సంగీత్; 1-45 విశ్వ సంగీతం; 1-50 తె. వా; 2-0 హైద్రా. వి. వలె; 2-10 ఉ. వా; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రసా. వా; 6-15 ఉర్దూలో కదంబ కార్యక్రమం; 7-0 తె. వా; 7-15 మరాఠీ శ్రోతలకు; 7-30 భారతీయ సంస్కృతి: ఉత్తరదేశవారి సేవ: సంగీత సంపత్తి ప్రసంగం; 7-45 మ. 8; 8-30 రేడియో న్యూస్ రీల్ - (ఢి 8); 8-40 విశ్రామసంగీతం; 8-45 ఖయాల్; 8-55 ఈ రోజు పార్లమెంటు సమీక్ష; 9-0 ఆం. వా; 9-15 ఉ వా; 9-30 ఆంగ్లమున (ఢి. 8); 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - బి

89.42 మీ (3355 కిలోసై.)

ఉదయం: 6-30 హైద్రా. ఎ. వలె; 7-45 ప్రసార సమాప్తి.

49.03 మీ (6120 కిలోసై)

8-0 హైద్రా. ఎ. వలె; 9-0 సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 11-40 హైద్రా ఎ వలె; 12-10 షేక్ హుస్సేన్: క్లారినెట్; 12-30 హైద్రా. ఎ. వలె; 1-0 జి. నటరాజన్; 1-30 హైద్రా ఎ వలె; 2-0 వాతావరణ సూచన, జె. నటరాజన్; 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై.)

సాయంత్రం. 6-0 హైద్రా. ఎ వలె; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 తె. వా; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 హైద్రా. ఎ. లె; 9-0 ఆం వా; 9-15 లలిత్ సంగీత్; 9-30 హైద్రా. ఎ. వలె; 10-30 వాతావరణ సూచన, సమాప్తి.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై.)
60.98 మీ (4920 కిలోసై.)

ఉదయం 6-45 మంగళ గానం; 7-0 తె. వా. 7-15 సంగీతమంజరి; 7-30 వయొలిన్; 8-0 ఆం. వా; 8-10 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-0 కార్మికుల కార్యక్రమం [తెలుగు]; 12-30 మాధ్యమిక పాఠశాలలకు; 1-0 కదంబం; 1-30 ఆం వా, 1-40 రమంజరి; 1-50 తె వా. 2-0 మధుర గీతం; 2-10 ఉన్నత పాఠశాలలకు; 2-40 సమాప్తి.

సాయంత్రం 5-30 పాశ్చాత్య సంగీతం. 6-0 ఆం. వా; 6-05 పాంతీయ శెయిదెశ్; 6-15 వాతావరణ సూచన, పానికి ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం); 6-25 కార్యక్రమ వివరణ [తెలుగు]; 6-30 కె. ఎ శ్రీనివాసన్; 7-0 తె. వా; 7-15 కమలా కెలాసనాథన్; 7-45 రాగం, తానం, పల్లవి: దేవకోటి నారాయణ అయ్యంగార్: రాగం; 8-30 శ్రోతలకోసం పాటలు; 9-0 ఆం. వా; 9-15 ఆంగ్లము; 9-25 వాద్యసంగీతం; 9-30 ఆంగ్లమున (ఢి 8); 10-30 సమాప్తి.

పెదాపురం కలరా వంగురి వృతి

పెదాపురం, నవంబరు 19

పెదాపురంలో 15 వ తేదీన యిద్దరు, 18 వ తేదీన ఒకరు కలరావల్ల చనిపోయారు. (వి. వి.)

హ్యూలెట్స్ మిక్చర్
వాడి వెంటనే విముక్తి పొందండి

మీ వృత్తి కూర్చున్నచోటనుండి కదలనవసరం లేనిది. కాయకష్టం లేనిది అయితే మీరు తరచు తీర్థశక్తి కోల్పోయి బాధపడతారు. ఎందుకలా బాధపడాలి? హ్యూలెట్స్ మిక్చర్ వెంటనే శాశ్వతమైన విపరణ నిస్తుంది. అది జీర్ణకోశం లోపలి భాగమున సురక్షకమైన పూతగా ఏర్పడి అందలి చిరాకు కల్గించు అమ్లసారమును నిస్సారమునుచేసి ఆహారము వక్రమంగా జీర్ణమగుటకు తోడ్పడును.

హ్యూలెట్స్ మిక్చర్ పిల్లలు జీర్ణాశయ బాధలకు బాగా తక్కువగా వనిచేస్తుంది. అధికంగా పోలేవలవాటుంటే వెల్లమందు చేర్చిన హ్యూలెట్స్ మిక్చర్ ను తీసుకోండి.

హ్యూలెట్స్ మిక్చర్ జీర్ణశక్తికి తోడ్పడును.

సి.జె. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
86/A నైనియప్ప నాయకన్ వీధి, మద్రాసు-3

JWT-CJH-1929

జాతీయ రక్షణనిధి పట్టి

ప్రజలు, ప్రభుత్వోద్యోగులు కనబర్చుతున్న గాఢాభిమానం

బంగారు ఉంగరాలు. ఒకరోజు వేతనం భక్తి పురస్సరంగా సమర్పిస్తున్న వైనం

విజయవాడ, నవంబరు 20

భారత జాతీయ రక్షణనిధికి ప్రజలు, ప్రభుత్వోద్యోగులు ఉత్సాహవంతులుగా, భక్తి పురస్సరంగా విరాళాలిస్తున్నారు.

రక్షణ నిధికి హనుమాన్ జంక్షన్ అన్ని సర్కిళ్లనుండి కొండవసారి ఉదారంగా విరాళాలు వచ్చాయి.

శ్రీ సీతారామపాల్ లక్ష్మీ రైస్ అండ్ గ్రౌండ్ ఆయిల్ మిల్ రు. 116; ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ ఉద్యోగులు 116; రైల్వేస్టేషన్ ఉద్యోగులు పిల్చుండికలిపి 90; మోటారు వర్క్స్ యూనియన్ తరపున 50; శ్రీ కానూరి వెంకటేశ్వరరావు 50; హనుమాన్ జంక్షన్ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం 10; పూబాబ్ రంగారావు 50; శ్రీ చిలమలశెట్టి వెంకట సుబ్బయ్య 25; శ్రీ జె. రామారావు ద్వారా 18; శ్రీ మట్టా ఆదినారాయణరావు ద్వారా 10; శ్రీ మొవ్వా సత్యనారాయణ 10; శ్రీ కె. వి. కృష్ణారావు 10; డాక్టర్ కె. వి. రంగారావు 10; అబ్దుల్ సుభాన్ 10; శ్రీ కె. గోకర్ణేశ్వరరావు, 10; శ్రీ కె. చలపతిరావు, 10; బాయా బ్రాహ్మణ సంఘం 10; జయా చిట్ ఫండ్ కమిటీ 8; శ్రీ ఎ. వి. కె. రెడ్డి 10; రు. 5 లు విరాళముగా యిచ్చినవారి పేర్లు: శ్రీయుతులు పి. హెచ్. రామమోహనరావు, కె. చిట్టిబ్బయ్య, పి. హెచ్ రామకృష్ణ, జి. సుబ్బారావు, ఎం. సుబ్బారావు, ఎస్. వెంకటరత్నం, బి. అప్పలస్వామి, జాన్ మెమోరియల్ ఆస్పటల్ కె. వి. రాఘవయ్య, కె. హనుమయ్య, పి. శ్రీనివాసరావు, టి. రాంబాబు గార్లు. ఇంకను రు. 2 చొ ఇచ్చినవారు 14 మంది రు. 1; ఇచ్చినవారు 21 మంది కలరు.

రాజమండ్రి

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారి రాక సందర్భంలో రాజమండ్రి సుబ్రహ్మణ్యమైదానంలో శ్రీ సత్యరాజు రామలింగరాజు అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది.

ఆదభళా క్రింది విరాళాలు వచ్చాయి:

శ్రీ మురుకులు ఆర్. రామకృష్ణ సెట్టివారి వాగ్దానం) రూ. 5/-, జి. వి భట్ 10/-, వడ్డీ ముత్యాలరావు (సెలవారీ వాగ్దానం) రూ. 100/-, బొండాడ ప్రభాకరరావు రూ 2/-, వారి శ్రీరాములు రూ 2/-, మానుకోట అప్పారావు రు. 5/-, పెనుగాడ సుబ్బారావు (సెలవారీ) రు. 5 లు, వుం. కం. లో రావు ఒక వుంగరము సప్త సూర్యనారాయణ రు. 5 దొంతిల తాతారావు రు. 11, అప్పన వెంకట రమణ రు. 5, మన్యం కృష్ణారావు రూ. 15 ఇచ్చారు.

శ్రీ బ్రహ్మయ్యగారి దండను వేలం వేయగా శ్రీ వై. కృష్ణమూర్తి రు 55/- లకు, శ్రీ రామలింగరాజుగారి దండను వేలంవేయగా వై. వెంకన్న దొర రు. 80/- లకు, మరోదండను వేలం వేయగా రు. 10/- కొన్నారు. శ్రీ వేలంగి బ్రహ్మజీ రు. 5/- కాయగూరి రాధాకృష్ణ రు 100/- రక్షణ నిధికి ఇచ్చారు. శ్రీ మనుమవారన్న గారు అభినందనలు తెల్పారు.

రాజమండ్రి అలకట్ తోట లూథరిన్ హైస్కూలువారు రు. 116/- ఇచ్చారు.

కళాకారుల ముందడుగు

రాజమండ్రిలో 16 వ తేదీన శ్రీ దేవత రామమోహనరావుగారి ఇంట్లో ఆంధ్రప్రదేశ్ కళాకారుల జీవరక్షణనిధి సంఘ కన్వీనర్ శ్రీ పసల సూర్యచంద్రరావుగారి అధ్యక్షతను రాజమండ్రిలోని వివిధ నాటక, నాట్య సంగీత సంఘాల ప్రతినిధులు, వివిధ కళాకారుల సభ జరిగింది. ఇందులో ప్రఖ్యాత నాటక, సినీదర్శకులు శ్రీ కరికిపాటి రాజారావుపాల్గొన్నారు. శ్రీమతి కోడూరి శీలావతి సభికులకు స్వాగతం చెప్పారు. రక్షణనిధి విరాళాల ఆవశ్యకతపై పలువురు ప్రసంగించారు.

రాజమండ్రి పట్టణానికి శ్రీ దేవత రామమోహనరావు (కన్వీనర్) శ్రీ యూసంకడ్డ వెంకట్రావు, భమిడిపాటి రాధాకృష్ణ, శ్రీమతి రత్నకుమారి, టి. దేవి రామశేషగార్లతో కమిటీ వెస్తున్నారు.

జాతీయ రక్షణనిధికి శ్రీ కన్నయ్య కళా విలాసంవారు రు. 11/-, సంగీత విద్యార్థులు రు. 25/-, ఆంధ్ర మహిళా గానసభ 1 కాసు, శ్రీ లక్ష్మీ గణపతి త్యాగరాజ సంగీతసభ రు. 25/-, శ్రీ వేంకటరాయ నాట్యమండలి రు. 10/-, శ్రీ అంకరాజు కంట్రావుగారు రు. 5/- విరాళా లిచ్చారు. (వి. వి.)

బందరు

బందరు ఉమాగోల్డు కవరింగువర్క్సులో శ్రీ తోట సుబ్బయ్య వారయుడుగారు రు. 1000 లు ప్రధాన మంత్రికి మనియార్డరు ద్వారా పంపించారు.

ఉమాగోల్డు కవరింగువర్క్సులో పని చేస్తున్న సిబ్బంది, వర్క్సు ఒక రోజు జీతం రు. 110 లు పంపించారు.

బందరు జీవరక్షణ పౌరసభా యసంఘానికి 8 వ తేదీ వరకు వాగ్దానాలు, వసూళ్లు కలసి 5 వేల రూపాయలు వచ్చాయి. బందరులో స్థానిక జీవతీర్థమీ ఏజంట్లు శిక్షణాతరగతులు నుగింపు సందర్భంలో ఏర్పాటుచేసిన సభకు శ్రీ గాజేపల్లి జగన్నాథరావుగారు అధ్యక్షత వహించగా వారికి వేసిన పూలదండను వేలం చేయగా శ్రీ అడ్డేపల్లి వెంకటేశ్వరరావుగారు ఆ పూలమాలను రు. 300 లకు కొట్టివేయించుకొని ఆ సొమ్ము జీవరక్షణ నిధికి కానుకగా జిల్లా కలెక్టరు శ్రీ కిరీం గారికి అందజేశారు. (వి. వి.)

ప. గో. జిల్లా కలెక్టరుకు చేరిన విరాళాలు

పశ్చిమగోదావరిజిల్లా కలెక్టర్ కు నవంబరు 15 వ తేదీవరకు జాతీయ రక్షణనిధికి చేరిన విరాళాలు.

జిల్లా కలెక్టర్ ఆఫీసు రు 361; జిల్లా పంచాయతీ ఆఫీసర్ రు 61 16; ప్రాజెక్టు ఆఫీసర్, ఐ.ఎ డి.పి. ఏలూరు 1 7.50; తణుకు తహశీల్దార్ రు 165; జిల్లా లేబరీ ఆఫీసర్ రు 126; సబ్ లేబరీ ఆఫీసర్ ఏలూరు రు 44-14; అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆఫ్. ఎస్. ఎఫ్. అకౌంట్సు, ఏలూరు రు 50; ఏలూరు తహశీల్దార్ రు 202; ఫ్యాక్టరీల ఇన్ స్పెక్టర్ ఏలూరు రు 121; జిల్లా ఇన్ స్పెక్టర్ ఆఫ్ ఎస్. ఎఫ్ అకౌంట్సు ఏలూరు రు 116; అసిస్టెంట్ కలెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్, కామర్సు, ఏలూరు 116 - 15; అసిస్టెంట్ కమిషనర్ హెచ్. ఆర్. అండ్ సి. ఇ. ఏలూరు 53-25, సబ్ లేబరీ ఆఫీసర్ భీమవరం రు 36; సబ్ లేబరీ ఆఫీసర్ చింతలపూడి రు 22; శ్రీ వే. సూర్యనారాయణమూర్తి రు 30; తహశీల్దార్ చింతలపూడి 250, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోదావరి పశ్చిమ విభాగం, నిడదవోలు రు 798; సబ్ లేబరీ ఆఫీసర్ పోలవరం 2, బి. డి. ఓ. పెద్దపాడు రు. 310-50; జిల్లా పరిషత్తు ఛైర్మన్ ప. గో. జిల్లా 10541-20; తహశీల్దార్ పోలవరం రు 1-9; ఆర్. డి. ఓ. ఏలూరు రు 74; జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసర్ ఏలూరు రు 243; ప్రిన్సిపాల్ పి. ఆర్. ఆర్. కాలేజి రు 158-89; జిల్లా పరిషత్ ఛైర్మన్ ప. గో. రు. 2003-1; శ్రీ కృష్ణా జూట్ మిల్లు ఏలూరు రు. 7000; సూపరింటెండెంట్ ఫూట్ వేర్ రు 43 25; జిల్లా ఎంప్లాయిమెంటు ఆఫీసు 30.95; సబ్ లేబరీ ఆఫీసర్ కొవ్వూరు 28; ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఫీల్డ్ కంట్రోలు డివిజన్ (ఏలూరు) 157.70; అసిస్టెంటు ఇంజనీర్ పి డబ్ల్యు డి. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ సబ్ డివిజన్ ఏలూరు 89 25; బి. డి. ఓ. బుట్టాయగూడెం 211.7; డెండులూ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రూ. 116 సి. డి. ఓ. డెండులూరు రు. 29-31; అసిస్టెంటు పురుష్ వెల్ఫేర్ ఆఫీసరు రు. 520-80; బి. డి ఓ భీమడోలు రు. 430; డివిజనల్ పంచాయితీ ఆఫీసు ఏలూరు రు. 25; అగ్రికల్చరల్ ఇంజనీర్ ఏలూరు రు. 81; కమర్షియల్ టాక్సు ఆఫీసర్ నర్సాపూర్ రు. 32; ఛైర్మన్ జిల్లా పరిషత్తు ప. గో. 5890-97; తాడిపూడి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఎస్. రామచంద్రరావు రు. 10; గూటాలపర్కా గ్రామోద్యోగ సంఘ అధ్యక్షుడు శ్రీ డి. సత్యారావు రు. 226; శ్రీ పి. హెచ్ పాపారావు రు. 10; తాడిపూడి సమితి విద్యార్థులు రు. 6; తాడిపూడి లార్జ్ సైజుడ్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు రు. 60; బి. డి. ఓ. కామవరపుకోట రు. 295-50; బి.డి.ఓ. గోపాలపురం రు. 263-15; తహశీల్దార్, నర్సాపూర్ రు. 12. (వి. వి.)

పాచిపెంట

శ్రీకాకుళం జిల్లా పాచిపెంట బ్లాక్ ప్రారంభోత్సవ సభలో శ్రీయుత బలివాడ రామారావు, యెడ్ల వెంకటస్వామి నాయుడు, పూసర్ల సత్యనారాయణ, పుట్టి సీతారాం పట్నాయిక్, కుమారి వైశ్య కాంతం బంగారు ఉంగరాలను శ్రీ నడపల్లి రామమూర్తి తులం బంగారం, శ్రీయుతులు దండితివిటి నాయుడు రు 25, పిన్నింటి సత్యనారాయణ రు. 25, బోయి చిన్నయ్య రు. 15, చిలికిలపల్లి సత్యనారాయణ రు. 5, జలంత్ రామచంద్రరాజు రు 5, పసల చెల్లయ్య రు. 5, కలిశెట్టి గంగయ్య రు: 5 రక్షణనిధికి సమర్పించారు. ఇంకా ఎంతో మంది శక్తికొలది సమర్పించారు.

ఈ సందర్భంగా బ్లాక్ ప్రారంభకులయిన శ్రీ నడపల్లి రామమూర్తి (ఆర్. డి. ఓ) గారి పూలహారాన్ని రు 20 లకు, సభాధ్యక్షులకు వేసిన పూలహారాన్ని రు 60 లకు శ్రీ పి.వి.ఎస్ పాత్రోగారు రామభద్రపురం సమితి అధ్యక్షులగు శ్రీ జి. పెడిపునాయుడుగారివద్ద ఒక పుష్పాన్ని రు 1 లకు శ్రీ మరి అప్పనాయుడు ఆర్. డి. ఓ. గారివద్ద ఒక ఏపిల్ పండును రు 10 లకు కొని ఆ డబ్బును రక్షణనిధికి సమర్పించారు. ప్రారంభోత్సవంలో ఉద్యోగించబడిన వెండి కత్తెరమాడ రక్షణనిధికి యిచ్చారు.

ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రూ 58 లు, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు రు 116 లు, శ్రీ కొల్లా సన్యాసయ్య రు 58 లు, యువజనసంఘం రు 30 లు, గ్రామ తలుపులు యువజన్నుంతివారు నెలకు రు 2 లు రక్షణ నిధికి సమర్పించుటకు వాగ్దానాలు చేశారు. ఈ ఉత్సవము శాసన సభ్యులు శ్రీ డి. సూరిదొరగారు అధ్యక్షత వహించారు. శ్రీ పి. యస్. ప్రకాశరావు ప్రార్థన చేశారు. శ్రీ సి. వి. ఎస్. పాత్రో వందన సమర్పణ చేశారు.

గుడివాడ

గుడివాడ కాత్ సరంట్సు అసోసియేషన్ లో యున్న బట్టల వర్తక సంఘం వారు కొంతమంది సభ్యులుగా భారతీయ స్వీయ రక్షణ నిధికి పైకం పంపించియున్నారు. అయినప్పటికీ అందరివద్ద తిరిగి వసూలైన రు 240 లను స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా (గుడివాడలో) 18 న జమకట్టారు.

గుడివాడ 17 వ వార్డు మందపాడు సి. బి. యం. ఎలిమెంటరి విద్యార్థులు రక్షణనిధి డబ్బాలు పుచ్చుకొని ఇంటింటికి తిరిగి అతి ఉత్సాహంతో రక్షణనిధిని వసూలుచేశారు. రిరు, ఉపాధ్యాయులు ఇచ్చిన మొత్తం కలిపి రు. 24 లు రక్షణ నిధికి పంపించారు.

గుడివాడ కలప వ్యాపారస్థులు శ్రీ వంకినేని సూర్యనారాయణ రక్షణనిధికి రు. 500 లు ఇచ్చారు.

నూజెళ్ల

కృష్ణాజిల్లా మోటూరు సమితిలోని నూజెళ్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు రూ 51 లు డబ్బు, ఒక బంగారం, గాజు, రెండు ఉంగరములు రెండు పదిరూపాయల నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు సమర్పించారు.

అంగలూరు

అంగలూరు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థినీ, ఉపాధ్యాయినీ బృందం మొదటి విభాగా రు. 233-93 లను, రెండవవిభాగా రు. 218-56 లను రక్షణ నిధికి సమర్పించింది.

ఇంద్రాల వాస్తవ్యులైన శ్రీ అమరసుమల్లి వెంకటేశ్వరావుగారి సతీమణి శ్రీమతి విమలాదేవి తమ బంగారు గాజులను జాతీయరక్షణ నిధికి పంపవలసినదిగా ప్రధానోపాధ్యాయినికి సమర్పించారు. వీటిని బ్యాంకుకు పంపడమైనది. నవంబరు పదునాలుగవ తేదీన పెద్దలూ జన్మదినోత్సవంనాటి విరాళములు రు. 351-50 లను కూడా పంపించారు.

గణేష్ ఆర్టులూమ్ ఆర్టిస్టు సాంబశివరావుగారు చిత్రించిన చిత్రపటము పాఠశాలలో బాటరీ వేయగా రు. 24 వచ్చినవి. ఈ మొత్తము నిధికి బహూకరింపబడింది

మొత్తం రక్షణ నిధికై ఉపాధ్యాయిని, విద్యార్థినుల కృషి ఫలితంగా ఇంతవరకు రు. 803-99 పంపడమైనది. ఇంకా కృషి జరుగుతున్నది.

ఏలూరు

పశ్చిమగోదావరిజిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీవారి సమావేశం 13 వ తేదీన, శ్రీ జవ్వాది లక్ష్మయ్యనాయుడుగారి అధ్యక్షతన జరిగింది. జీవరక్షణనిధికి స్థానిక గ్రంథాలయ నిధులనుంచి రు. 1,116 యిచ్చుటకు తీర్మానించారు.

'ధరలను పెంచబోమని రైసుమిల్లర్ల ప్రకటన'

గుంటూరు, నవంబరు 19

గుంటూరు రైస్ మిల్లర్సు అసోసియేషన్ ఆఫీసులో శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణగారి అధ్యక్షతన 16 వ తేదీన జరిగిన సాధారణ సమావేశములో క్రింది తీర్మానం చేశారు:

"వైనా దురాక్రమణ సన్నివేశ సందర్భములో తమకే పరిస్థితుల దృష్ట్యా ప్రజాక్షేమము కొరకు ఆహార ధాన్యములతో వ్యాపారము చేయు మిల్లర్లమైన మేము ధాన్యము, బియ్యము వగైరాలు ధరలు పెరుగునని నిల్వ వుండకా ప్రజలవాడుకకు యెప్పటికీ పుష్కలముగా విడుదల చేస్తాము. ప్రభుత్వంవారి పుత్తడుపులతో సహకరించుతాము. జీవరక్షణ నిధికి తోటి మిల్లర్లను ఈ విషయములో సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము." (వి. వి.)

డిసెంబరు 20 న తిరిగి పార్లమెంటు సమావేశం

న్యూఢిల్లీ, నవంబరు 20

పార్లమెంటు సమావేశం ఈ నెల 26 న వాయిదా పడిన తరువాత డిసెంబరు 20 న మళ్ళీ సమావేశం కావచ్చునని తెలుస్తున్నది.

ప్రస్తుత సంక్షోభావస్థితిని గురించి పార్లమెంటుకు ఎప్పటికప్పుడు ప్రభుత్వం తెలియజేయడానికిని లు గా పార్లమెంటు పుష్కరసభలను పలుమార్లు సమా

బంగారు, వెండి ధరలు

విజయవాడ, నవంబరు 20

[మధ్యాహ్నం 1 గంట]

మేలిమి పోల్లా 10 గ్రా.	రు. 108-00
మూడు 10 గ్రాములు	రు. 108-00
నవరసు 8 గ్రాములు	రు. 90-00
వెండి 1 కిలోగ్రాం	రు. 215-00
వెండి 10 గ్రాములు	రు. 2-25

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, నవంబరు 20

విజయవాడ వ్యవసాయ మార్కెటింగ్ ఆఫీసు వేసి అందజేసిన ఉత్పత్తిదారులనుండి కొనగోలు చేయు టోకుధరలు. (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు లేక 220½ పౌనులు:

ధాన్యం

నంబ్లు	విజయవాడ	రు. 44-25
,,	కాకినాడ	43-47
అక్కుర్సు	విజయవాడ	37-45
,,	తాడేపల్లిగూడెం	36-18
,,	కాకినాడ	37-50
,,	ఆముదాలవలస	40-00
పన్నకష్టకాటుకలు	తాడేపల్లిగూడెం	39-47
పన్నాలు	ఆముదాలవలస	41-88
మొలగొలుకులు	నెల్లూరు	45-00

మిల్లు బియ్యం

పన్నాలు	విజయవాడ	రు. 63-47
,,	ఆముదాలవలస	65-90
అక్కుర్సు	విజయవాడ	57-90
,,	తాడేపల్లిగూడెం	60-81
,,	కాకినాడ	57-76
,,	ఆముదాలవలస	61-35
పన్నకష్టకాటుకలు	తాడేపల్లిగూడెం	64-86
నంబ్లు	కాకినాడ	70-38
,,	చిట్టూరు	77-79
మొలగొలుకులు	నెల్లూరు	71-88

వేరుశనగ

కాయలు	విజయవాడ	రు. 76-00
,,	నంద్యాల	66-87
,,	ఆదోని	65-62
,,	విజయనగరం	49-84
పప్పు	విజయవాడ	81-00
,,	నంద్యాల	87-50
,,	ఆదోని	84-00
,,	విజయనగరం	84-00
నూనె	విజయవాడ	180-00
,,	నంద్యాల	171-20
,,	ఆదోని	175-00
,,	విజయనగరం	175-56

అపరాలు

కందులు	విజయవాడ	రు. 59-00
,,	గుంటూరు	59-00
,,	ఆముదాలవలస	51-61
పెసలు	విజయవాడ	77-00
,,	గుంటూరు	80-00
,,	ఆముదాలవలస	78-11
పెసలు	విజయవాడ	50-00
,,	గుంటూరు పల్లవి	49-00
,,	,, పచ్చని	54-88
శనగలు	విజయవాడ	49-00

జొన్నలు

అనంతపురం	సంద్యాల	45-00

బెల్లం

మొదటిరకం,	అనకాపల్లి	రు. 60-00
మూడవరకం	అనకాపల్లి	47-10
మొదటిరకం,	హిందుపూరు	90-00
మూడవరకం	,,	65-00

జీడిపప్పు

రాజోలు	అమెరికన్ రకం	రు. 454-55
,,	కేవాళి	427-27
,,	బద్దలు	390-90
,,	ముక్కలు	809-10

మిర్చి

దేశవాళి	గుంటూరులో:	రు. 810-00
జి. 2 రకం	,,	290-00
పల్లి రకం	,,	800-00

నెయ్యి

గుంటూరులో		రు. 500-00

కొబ్బరికాయలు

వెయ్యింటికి ధరలు

	కొత్తవి:	పాతవి:
విజయవాడ:	రు. 195-00	225-00
పాలకొల్లు:	160-00	200-00
రాజమండ్రి	150-00	200-00

పసుపు

దుగ్గిరాలలో:	కొమ్ములు	రు 157-75
	కాన్యులు	రు 160-00
కడపలో:	కొమ్ములు	140-00
	దుంపలు	130-00

జనపవార

విజయనగరం	మొదటిరకం	రు 62-96
	రెండవరకం	57-61
	మూడవరకం	49-60
ఆముదాలవలసలో	మొదటిరకం	60-65
	రెండవరకం	56-00
	మూడవరకం	40-66

జీవ పదార్థాలని పశ్చిమలు కోసిన విషయం పాఠకులకు విదితమే.

అన్ని పార్టీల వాయకులతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణస్వామి సంప్రతింపులు జరిపిన తరువాత ఈ నిర్ణయం జరిగిందని తెలుస్తున్నది.

డిసెంబరు 30 న ప్రారంభమయ్యే సమావేశం రెండు వారాలపాటు జరుగుతుందని తెలుస్తున్నది.

తిరుపతిలో డా॥ మోడీ నేత్ర చికిత్స క్యాంపు

తిరుపతి, నవంబరు 1

డిసెంబరు 7వ తేదీనుండి 15 రోజులపాటు డా॥ మోడీగారు వుచిత నేత్రాచికిత్సా కేంద్రాన్ని నిర్వహిస్తారు. కైద్యము, యితరవసతులు వుచితం. ఇందుకుగాను జీవస్థానము బాబు రూ 15000/ మంజూరు చేశారు (వి.వి.)

మన జీవితమును లన్నియు నిర్దిష్టమైన పదతులలో నడిచేవి నప్పుడే మనము లయబద్ధమైన జీవితాన్ని అనుభవిస్తాము. కనిబిందులో ఏ ఒక్కటైనా పని చేయనప్పుడు జీవిత క్రమం తప్పుతుంది. సాధనా సిద్ధమకరధ్వజ అన్ని విధాలుగా లయబద్ధమైన జీవితానికి ఒక దర్పకమైన టానిక్.

ఇది తిరిగి త్వరగా ఆరోగ్యమును తేకూర్చి మరియు అప్పటినుండి లయబద్ధమైన జీవితాన్ని నిర్వహింపగలదు.

సాధనాసిద్ధ మకరధ్వజ

సాధనా ఔషధాలయ ఢక్కా

పావన ఔషధాలయరోడ్, కలకత్తా - 48.
అధ్యక్ష - డాక్టర్ జోగేశ్‌చంద్ర ఘోష్,
యమ్. ఎ. ఆయుర్వేద-శాస్త్ర, ఎఫ్. సి. యస్. (లండన్)
ఎమ్ పి. యస్. (అమెరికా) లాగల్సార్ కాలేజ
మాజీ ప్రొఫెసర్.
కలకత్తా కేంద్రం: ఆయుర్వేదాచార్య
డాక్టర్ వరేశ్‌చంద్ర ఘోష్, ఎమ్. బి. బి. యస్. (కలకత్తా).

8/62




చైనా దురాక్రమణల సహించం-
బలం
ధనం
రక్తం
ఇయ్యవలసిందే
మన విముక్తం
ధర్మం...
పద్మశ్రీ వారి
సిరిసంపదలు
నిర్మాత
దర్శకుడు
వి. వెంకటేశ్వర్లు. B.A + పి. పుల్లయ్య. BA
ప్రదర్శనాలు సాగుతున్